# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21, ఏప్రిల్ 2023 16 పేజీలు


## మినీ స్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



8లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్

ఉ॥ 04 : 29



2లో..



- జగిత్యాలలో విచ్చల విడిగా అమ్మకాలు
- నాడు పట్టణాలకే పరిమితం
- నేడు గ్రామాలకు పాకిన గంజాయి వాడకం
- తక్కువ ఖర్చుతో కిక్కు
- డబ్బులకై తల్లి దండ్రులపై దాడులు
- పెడదారిన పడుతున్న యువత

## గంజాయి మత్తులో యువత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** యువకులు, విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కుంటుంబానికి, పట్టణానికి, గ్రామానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం దాని విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై అఘాయిత్యాలు, దాడులు, ప్రేమ వ్యవహారాలు, తల్లిదండ్రులపై దాడులు జీవితాలను పాడు చేసుకుంటున్నారు.

## మానకొండూర్‌లో తుపాకి కలకలం

- యువకుడిపై తుపాకితో హత్యాయత్నం
- యువకుడితో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని యాదవ్‌నగర్‌కు చెందిన భాషబోయిన అరుణ్‌యాదవ్(40)అనే పాత నేర చరిత్ర కలిగిన యువకుడి ఇంటిపై బుధవారం రాత్రి ముగ్గురు యువకులు వచ్చి నాటు తుపాకితో బెదిరించి హత్యాయత్నం చేసిన ఘటన మండలంలో గురువారం కలకలం రేపింది. మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ కేంద్రానికి చెందిన భాషబోయిన అరుణ్‌యాదవ్ అనే యువకుడిపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

2లో...

## హరితహారం ప్లాంటేషన్‌కు సన్నద్ధంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హరితహారం ప్లాంటేషన్ చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ప్లాంటేషన్, ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పనులలో లేబర్ మొబిలైజేషన్, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఓటర్ల జాబితా అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

## ఘనంగా మంత్రి ఈశ్వర్ జన్మదిన వేడుకలు

2లో..



# గంజాయి మత్తులో యువత

మొదటి పేజి తురువాయి..

కొందరు రోమియో వేషాలు వేస్తూ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థినిలను వేదిస్తూ, చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు, ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తూ జగిత్యాల జిల్లాలో విద్యార్థులు, యువత గంజాయి మత్తులో చిత్తవుతున్న పట్టించుకోనే నాధుడే కరువైనాడు. కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకునే వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షణలకు పాల్పడుతూ కేసుల పాలై కుంటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్‌ల చుట్టు తిప్పుతున్నారు. మద్యపానం సేవిస్తే ఎక్కువ ఖర్చు కాగా గంజాయి తక్కువ ఖర్చుతో మత్తు రావడంతో యువకులు, విద్యార్థులు గంజాయికి ఎక్కువగా బానిసౌతున్నారు. గతంలో జగిత్యాల జిల్లాకు నిర్మల్, ఉట్నూర్,ఖనాపూర్, నిజామాబాద్, అదిలాబాద్, మంచిర్యాల, లక్షెట్‌పేట, బోదన్, కడెం, చిన్న బెల్లాల నుండి బోర్నపల్లి బ్రిడ్జి మీదుగా, తదితర ప్రాంతానుండి ఎక్కువగా గంజాయి సరఫరా అవుతుండేది. పోలీసులు గట్టిగా నిఘా పెట్టడంతో మద్యలో కొంత వరకు పరఫరా తగ్గింది. కాగా ఈ మద్య కాలంలో మల్లి గంజాయి అదే ప్రాంతాల నుండి సరఫరా ఎక్కువ కావడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. 9వ తరగతి పిల్లల నుండి మొదలుకొని ఇంటర్, డిగ్రి విద్యార్థుల వరకు అనగా 14 నుండి 25 సంవత్సరాల యువకులు గంజాయి మత్తుకు బానిసై తూగుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టిలు ఉన్నాయి. కాగా పట్టణంలోని ధర్మపురి రోడ్డులోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రి కళాశాల ప్రాంతం, బైపాస్ రోడ్డు, భీరయ్య గుడి, మిషన్ కౌంపౌండ్, గంజ్ రోడ్, మంచి నీళ్లబావి, తీన్ ఖని, టిఆర్‌నగర్, పెరుకపల్లి, గొల్లపల్లి రోడ్, తాతమ్మగుడి,నర్సింగాపూర్ రోడ్డు, ప్రయివేట్ ఐటిఐ కళాశాల ప్రాంతం, నర్సింగాపూర్, దరూర్‌క్యాంపు, అచ్చుబండ గుడి , లింగంపేట రైల్యే ట్రాక్,కరీంనగర్ రోడ్, నిజామాబాద్ రోడ్‌ఉరి చివరి ప్రాంతాలు, చెట్ల పోదలు ఉన్న ప్రాంతాలలో ఉదయం మద్యాహ్నాం, రాత్రి సమయాల్లో ఎక్కువగా అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నారు. కనిపించిన ద్వీచక్ర వాహనాలను దొంగిలించి కొంతదూరం తీసుకెల్లడం అక్కడే పడేసి వెల్లడం, కొందరు ఇతర ప్రాంతలకు తరలించి విక్రయించడం జరుగుతుంది. రెండు నెలల క్రితం జగిత్యాల మండలం గొల్లపల్లి రోడ్డులో గంజాయి సేవించిన వ్యక్తులు రొడ్డు వెంట వేల్లుతూ ట్రాక్టర్ సంబందించిన పరికరాలు ఎత్తుకెల్లి ఆక్రమించగా కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. కాగా మంచినీళ్ల భావి ప్రాంతంలో గతంలో ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం ఉండేది. అభవనం గత కొన్ని సంవత్సరాలు కాలి గా ఉండడంతో అ పాత భవణంలో యువకులు ఉదయం, మద్యాహ్నాం, రాత్రి సమయాలలో అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నట్లు అప్రాంత కాలని వాసులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా టిఆర్‌నగర్‌లో అన్ని రకాల వ్యవహరాలు జరుగుతుంటాయి. అప్రాంతలో 24 గంటలు ఎవరో వస్తుంటారు పోతుంటారు జన సంచారం ఎక్కువగా ఉంటుంది. ఆ ప్రాంతంలో ఎక్కువగా గంజాయి సేవించే వ్యక్తులు ఉన్నారని ఈ ప్రాంతంలో ఎక్కువగా ఘర్షణలు జరుగుతున్నాయని ఈ ప్రాంతంలో పోలీసుల నిఘా ఎక్కువగా ఉండాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.అంతే కాకుండా జగిత్యాలలో కొన్ని ప్రాంతాలలో హుక్కా సెంటర్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అలాగే హుక్కా మిషన్‌లను ఊరి చివరకు తీసుకెళ్లి అందులో గంజాయి వేసి యువకులను ఆ ప్రాంతాలకు తీసుకెళ్లి గంటకు కొంత రుసుము తీసుకోని హుక్కా మిషన్‌తో గంజాయి పోగ పీల్చుతున్నట్లు సమాచారం.అంతే కాకుండా కొంత కాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, భీర్‌పూర్, ధర్మపురి, మల్యాల, గొలపల్లి,ఇబ్రహింపట్నం, వెల్కటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యాల మల్లాపూర్ జిల్లాలోని అన్ని మండలాల తో పాటు, లక్ష్మిదేవిపల్లి, రంగాపేట, పెంబట్ల కోనాపూర్ గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో ఎక్కువగా గంజాయి సేవిస్తున్నారు. పలు గ్రామాలలో,మండలాల్లో జోరుగా గంజాయి సరఫరా అవుతుండగా యువత దానికి భానిస అవుతున్నారు. యువత గంజాయితో పాటు, మెడికల్ షాపులలో దోరికే వైట్‌నర్, దగ్గు సిరప్‌లు తాగుతున్నారు. మొదట విద్యుర్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు. అలవాటు అయిన విద్యార్థులు ఇంటి వద్దనుండి డబ్బులు తీసుకోని గంజాయి కొనుక్కొని తనతోపాటు తన మిత్రులకు అలవాటు చేస్తున్నారు.ఒక సారి అలవాడు పడ్డ వ్యక్తి అ గంజాయి త్రాగే వరకు తన మనసు తన అదీనంలో ఉండదు. దీంతో ఇంట్లో , బయట ఘర్షనలు పడుతుంటారు. కొందరి ఇళ్లలో తన తండ్రి దుభాయి, గల్ఫ్ దేశాలలో ఉండగా ఇంట్లో ఎదో ఒక అబద్దాలు చేపుతూడబ్బులు ఇంటి నుండి తీసుకేళ్తూ గంజాయి కొనుగోలు చేస్తూ జల్సాలకు అలవాటు పడుతున్నారు.అంతే కాకుండా ఉదయం నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డుపై వేల్లుచున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్థించడం,ఘర్షణలకు దిగడం జరుగుతుంది.వారి వారి ఇండ్లలోకి రాత్రి 12 నుండి 2 గంటల మద్య వెల్లడం జరుగుతుంది. ఇంట్లో మందలిస్తే ఘర్షణలు చేయడం తల్లిదండ్రులపై దాడులు చేయడం, కర్రలతో, రాడ్లతో దాడి చేయడం జరుగుతుంది, అడిగిన కాడికి డబ్బులు ఇవ్వాలి లేదా దాడి చేయడం లేదా అత్మహత్య చేసుకుంటానని బెదిరించడం జరుగుతుంది. దీంతో చేసేది తల్లి దద్రులు డబ్బులు ఇవ్వవలసి వస్తుంది. జగిత్యాల జిల్లాలోని ఇబ్రహింపట్నం మండలంతో పాటు ఇతర మండలాల్లో పాఠశాల, కళాశాలలోని విద్యార్థులు, యువకులు గంజాయికి భానిసై ఆ మత్తులో కళాశాల, పాఠశాల విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించడం,వసతి గృహాలలో రాత్రి సమయంలో ప్రవేశించడం జరిగింది. దీంతో విద్యార్థినులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు సమాచారం. విద్యార్థినిలు ప్రదానోపాధ్యాయులకు, కళాశాల ప్రిన్సిపల్స్‌కు, తల్లిదండ్రులకు, చెప్పలేక మదన పడుతూ భయాందోళనకు గురువుతున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో మామిడి తోటలలో విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం.గంజాయి సరఫరా ఇతర ప్రాంతాల నుండి విచ్చల విడిగా సరఫరా అవుతు, క్రయ విక్రయాలు ఇంత జరుగుతున్న పోలీసులకు విషయం తేలిసే జరుగుతుందని పలువురు అరోపిస్తున్నారు.నిఘా వ్యవస్థ,పోలీసు వ్యవస్థ ఎందుకు అరికట్టలేక పోతుందని పలువురు విమర్షిస్తున్నారు.గంజాయి మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తు సర్వనాశనమవుతుందని దీనిపై ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదని అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయికి భానిసైన యువకులు జీవితాలు వ్యర్థం అవుతున్నాయని, వారి కుటుంభాలు అస్థవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొదరు మృతి చెందగా, కొందరు పిచ్చివాల్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. ఇప్పటికైన పోలీసు, సంభందిత అధికారలు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయిని అరికట్టాలని, జిల్లాలో క్రయవిక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకారం గట్టి చర్యలు తీసుకోని యువతను,వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.



**గంజాయి కట్టడీకి స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశాం**

**ఎగ్గడి భాస్కర్,ఎస్పీ జగిత్యాల జిల్లా..** జగిత్యాల జిల్లాలో కొంత వరకు గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నదని,గంజాయి కట్టడీకి స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశామని,గంజాయి విక్రయించిన,సరఫరా చేసిన,వాడిన,చట్టరీత్యా నేరమన్నారు.జిల్లాలో గంజాయి అరికట్టడానికి స్పెషల్ ఫోకస్ పెట్టామని,స్పెషల్ టీమ్‌లు మండలాలు,గ్రామాలు పట్టణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారని,దొరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గతంలో క్రయవిక్రయాలు చేసినవారిపై కేసులు పెట్టడం జరిగిందని,నేడు గంజాయి ఎవరైనా క్రయవిక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# మానకొండూర్‌లో తుపాకి కలకలం

మొదటి పేజి తురువాయి..

మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ కేంద్రానికి చెందిన భాషబోయిన అరుణ్‌యాదవ్ అనే యువకుడిపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అరుణ్‌యాదవ్ నేర చరిత్రను దృష్టిలో పెట్టుకొని నగర బహిష్కరణను చేపట్టడం జరిగింది. దీంతో గోదావరిఖనిలో ఉంటున్న వీణవంక సాయితేజ, కొరటే ప్రదీప్‌కుమార్(బన్నీ), యాదగిరిగుట్టకు చెందిన పాల మల్లేష్ ముగ్గురు యువకులతో అరుణ్‌యాదవ్‌కు స్నేహం ఏర్పడింది. వీరి నలుగురు స్నేహం కొన్నాళ్లు కొనసాగింది. వీణవంక సాయితేజ సోదరి సుమారు రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకుని మృతిచెందింది. అలాగే గంజాయి రవాణా కేసుల్లో పలుమార్లు పోలీసులకు సాయితేజ పట్టుబడడంతో తన సోదరి ఆత్మహత్యకు, గంజాయి రవాణా కేసులో పోలీసులకు అరుణ్‌యాదవ్ పట్టించాడని మనస్థాపానికి గురైన సాయితేజ ఎలాగైన అరుణ్‌యాదవ్‌ను హత్య చేయాలనుకున్నాడు. సాయితేజ తన స్నేహితులైన ప్రదీప్‌కుమార్(బన్నీ), మల్లేష్ ముగ్గురు కలిసి పథకం ప్రకారం హైదరాబాద్‌లో నాటు తుపాకి (తాపంచ)కొనుగోలు చేశాడు. మానకొండూర్‌లో బుధవారం రాత్రి అరుణ్‌యాదవ్ తన ఇంటిముందు గ్రామ స్నేహితులతో కలిసి మధ్యం సేవిస్తుండగా సాయితేజ, ప్రదీప్‌కుమార్(బన్నీ), మల్లేష్ ముగ్గురు ఒకేసారి ఇంటివద్దకు రావడంతో ముందుగా ఒకరిని ఒకరు పలకరించుకున్నారు. ఇంతలో సాయితేజ మధ్యం సీసాను తీసుకొని అరుణ్‌యాదవ్ తలపై దాడిచేసి, వెంటతెచ్చుకున్న తుపాకితో చంపుతానని బెదిరించడంతో అరుణ్‌యాదవ్ భయందోళనకు గురై ఆముగ్గురు యువకులను తోసేసి పక్కింట్లోకి పారిపోయే ప్రయత్నంలో తోపులాటలో తుపాకిలో ఉన్న బుల్లెట్ ఒకటి కింద పడిపోయింది. ఆముగ్గురు యువకులు అరుణ్‌యాదవ్ వెంటపడి చితకబాదారు. అడ్డుపడిన పక్కింటి బంధువుగా వచ్చిన శ్రీనివాస్, లత, మరోకరిని కూడా తీవ్రంగా గాయపరిచారు. దీంతో గ్రామస్తులు అందరు కలిసి మల్లేష్‌ను పట్టుకోగా సాయితేజ, ప్రదీప్‌కుమార్ పరారైనట్లు తెలిపారు. ఈ సంఘటనలో కల్లేడుకు చెందిన మధును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన అరుణ్‌యాదవ్‌తో పాటు మరో ముగ్గురిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అరుణ్‌యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. మానకొండూర్‌లో యువకుడిపై తుపాకితో హత్యాయత్నం ఘటనతో ప్రజలు ఒక్కసారి భయాందోళనలకు గురయ్యారు.



# ఘనంగా మంత్రి ఈశ్వర్ జన్మదిన వేడుకలు



మొదటి పేజి తురువాయి..

**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండల బిఆర్ఎస్ నాయకులు గురువారం హైదరబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగల్‌విండో చైర్మన్ వోరుగంటి రమణారావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్‌రావు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, రాకేష్, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, బండి వెంకన్న, బాలసాని శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, రమణాకర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో, మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాణగంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, సింగల్‌విండొ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, మేరుగు శ్రీనివాస్, ఉప్పులంచ లక్ష్మన్, బాలసాని శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, రాకేష్, రవి నాయక్, అందె వెంకటేశం, సాయిని రవి, కాశెట్టి సత్తయ్య, మాదారపు కర్ణాకర్ రావు, సోల్లెటి సంతోష్, షేక్ షఖీల్, జానీ పాష, అజ్మీరా భూమా నాయక్, ఇరుగురాల అజేయ్, రాజశేఖర్ గౌడ్, తిరుపతి, జేరిపోతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం ప్లాంటేషన్‌కు సన్నద్ధంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ మాసం నుంచి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం ఉందని, ప్రస్తుత సంవత్సరంలో నీటి పారుదల శాఖ పరిధిలో అధిక శ్రద్ధ వహించి లక్ష్యాలు నెరవేర్చాలని కలెక్టర్ సూచించారు. హరితహారంలో భాగంగా ఇరిగేషన్ భూముల్లో మొక్కలు నాటేందుకు వీలుగా మండలాలు, గ్రామాల్లోని భూములు అన్ని క్లియర్‌గా ఉండాలని,ఎంపిడిఓ, తహశీల్దార్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, జిల్లాలో నీటి ప్రాజెక్ట్‌లు, కాల్వల కింద సేకరించిన భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న గురువారం లోగా ప్రతి మండలంలో కనీసం 10 కిలోమీటర్ల మేర, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లో 20 కిలోమీటర్ల మేర ప్లాంటేషన్ చేసేందుకు అనువుగా ఉన్న భూములను గుర్తించి సర్వే నివేదిక సమర్పించాలని తెలిపారు. జిల్లాలో ఎల్లంపల్లి, కాళేశ్వరం, ఎస్ఆర్ఎస్‌పి ఇతర ప్రాజెక్ట్‌ల కోసం సేకరించిన భూములు మండలాల వారీగా వాటి ప్రస్తుత స్థితిగతులపైన కలెక్టర్ అధికారులతో చర్చించారు. అంతకు ముందు డిఆర్‌డిఓ శ్రీధర్ మాట్లాడుతూ బ్లాక్ ప్లాంటేషన్ కోసం 108 ఎకరాలు, కెనాల్ ప్లాంటేషన్ కోసం 636 కిలోమీటర్ల మేరకు, సాయిల్ ప్లాంటేషన్ కింద 145 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని, సంబంధిత శాఖ అధికారులు వివరాలు ఇవ్వడం జరిగిందని, అంతర్గాం మండలంలో బ్లాక్ ప్లాంటేషన్‌కు అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు, ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరో సారి ధ్రువీకరించాలని కలెక్టర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓలు వెంకట మాధవ రావు, వీరబ్రహ్మాచారి, డిఆర్‌డిఓ శ్రీధర్, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈఈలు, డిఈలు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కెవై.ప్రసాద్, ఎన్నికల డిటి ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# బీజేవైయం మాజీ అధ్యక్షుని హత్య నిందితుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన బీజేవైయం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌సింగ్ ఠాకూర్‌ను హత్య చేసిన నిందితులను డీఎస్పీ రవీందర్‌రెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్ గురువారం అరెస్ట్ చూపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రవీణ్‌సింగ్ అనే వ్యక్తిని పాత కక్షలతో పాటూ కటికెవాడకు చెందిన జగదీశ్వర్ అనే వ్యక్తి భార్యకు ఫోన్ చేయడం, లైంగికంగా వేధిస్తున్నాడనే అనుమానంతో నిందుతులు మనస్సులో పెట్టుకొని చంపుదామనుకున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 16న ఆదివారం రాత్రి సుమారు 11.30 సమయంలో కోరుట్లలోని అయిలాపూర్ దర్వాజ సమీపంలో గల కోర్టుకు వెళ్లే దారిలో ప్రవీణ్ సింగ్‌ను విచక్షణ రహితంగా సాపతి బండ రాళ్లతో, బీరు సీసాతో విచక్షణ రహితంగా దాడి చేసి పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన పోతువంచ రాహుల్ రాజ్, గాంధీరోడ్‌కు చెందిన పోగుల రాజేష్, పటేల్‌రోడ్‌కు చెందిన ఒరుగంటి వెంకటేష్, ప్రకాశంరోడ్‌కు చెందిన బోయిని



కళ్యాణ్, కేసీఆర్ కాలనీకి చెందిన గుమ్మడి శశి కుమార్‌లు దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన ప్రవీణ్‌సింగ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషయంలో కరీంనగర్‌లోని ప్రతిమ ఆస్పత్రికి అక్కడి నుండి గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 17న రాత్రి 7.29 సమయంలో మృతి చెందాడు. ప్రవీణ్ సింగ్ తల్లి ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో 9మందిపై కేసు నమోదు చేశామని, నిందుతులు ఆచూకి వెతకడం కోసం మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్సై సతీష్ గార్లతో రెండు టీంలు ఏర్పడి వెతుకుతుండగా, ఈ నెల 20న వేములవాడకు వెళ్ళ దారిలో ఎకీన్‌పూర్ శివారులో హత్య చేసిన ఐదుగురు నిందితులను పట్టుకొని వారి నుండి రెండు మోటర్ సైకిళ్లను, 5సెల్‌ఫోన్లను, హత్య చేయడానికి ఉపయోగించిన సవతి బండరాళ్లను స్వాధీన పర్చుకొని కోర్టులో హాజరు పరిచామన్నారు. ప్రవీణ్‌సింగ్ హత్య కేసులో సంబంధం ఉన్న మిగితా నేరస్తులను సైతం గుర్తించి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. హత్య కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సతీష్‌లను ఎస్పీ భాస్కర్, మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డిలు అభినందించారు.

## ఆత్మీయ సమ్మేళనంతో రసమయి కి బ్రహ్మరథం పట్టిన మానకొండూరు నియోజకవర్గ ప్రజలు

-- భారీగా తరలివచ్చిన తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు

-- మరోసారి రసమయన్న కే పట్టం కడుతామంటూ ఆశీర్వదించిన ప్రజలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో నిర్వహించిన తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ బస్వరాజు సారయ్య, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణ



రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రాగా, కొత్తపల్లి స్టేజీ వద్ద నుండి సాయిరాం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు జై తెలంగాణ నినాదాలతో హోరెత్తిస్తూ భారీ ర్యాలీ కొనసాగింది. సిఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎమ్మెల్యే రసమయన్న ప్రతి నిత్యం ప్రజలకు సేవ చేస్తూ మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేశారని, ముచ్చటగా మూడవ సారి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నామంటూ ఆశీర్వదించారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఈటల

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శ్రీరాముల పేట గ్రామం నుండి ఆర్‌విఎం ఆసుపత్రికి 60 మందిని పంపించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు వ్యవసాయం, కూలీ పనిచేస్తూ జీవిస్తున్నారని, రెక్కాడితే డొక్కడని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యుల్లో ఏదైనా అనారోగ్యం సంభవిస్తే పట్టణాలలోని కార్పొరేట్ ఆసుపత్రులకి వెళ్లి వైద్యం కోసం లక్షల రూపాయలు చెల్లించి వైద్యం చేయించుకునే స్తోమత లేక నిస్సహాయ స్థితిలో కాలం వెళ్ళదీస్తున్న నియోజకవర్గంలోని ప్రజలకు అండగా ఎమ్మెల్యే ఈటల తన వంతుగా హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా అన్నిరకాల వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు అందించి ఉచిత భోజనంతో పాటు మందులు అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులైన తర్వాత ఇంటి వద్ద దింపే కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఇలాంటి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న ఈటల మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి బాబురావు, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మారం తిరుపతి రెడ్డితో తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రం కోసం 1530 రోజులు నిరాహార దీక్ష శిబిరాన్ని నడిపిన పొరుపల్లి వైకుంఠపతి 7వ వర్ధంతి సందర్భంగా, భూహక్కులు, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన ఇంద్రవెల్లి అమర వీరులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సుల్తానాబాద్ మండల కేంద్రంగా ఉద్యమాన్ని ఉధృతంగా చేసి ఎంతో మంది ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిన చరిత్ర వైకుంఠపతి అన్నది అని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంకు కారణమైన ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. పోలీస్ తుటాలకు నెత్తురోడి మరో జలియన్ వాలా బాగ్‌లా మారిన ఇంద్రవెల్లి అమరవీరుల ఉద్యమత్యాగాలను నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లయ్య, సతీష్, వెంకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ


పాలకుర్తి, ప్రభాతవార్త.



సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినం సందర్భంగా వివెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ముంజంపల్లి క్రీడా కారులకు టీ షర్ట్స్, క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. కొప్పుల ఈశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడాకారులకు ఈ సహాయాన్ని అందజేసినట్లు హరీష్ రెడ్డి పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ గ్రామాలకు ఎనలేని సేవలు అందిస్తున్నాడని హరీష్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆయన ఆధ్వర్యంలో మరింత అభివృద్ధిని హరీష్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, ముంజంపల్లి సర్పంచ్ పల్లె అశోక్‌తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో యువకులు కేక్ కట్ చేసి మంత్రి ఈశ్వర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## పెద్దపల్లిలో మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కేక్ కట్ చేసి పంచారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సెలర్లు లైశెట్టి బిక్షపతి, గాదె మాధవి, పూదరి చంద్రశేఖర్, బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ సతీష్ గౌడ్, నాయకులు ఎరుకల రమేష్, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, పొగాల శ్రీకాంత్, పునుకొండ సునీల్, ఖదీర్ ఖాన్, పైడ రవి, కుమార్, దేవనంది దేవరాజ్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కొట్టె లక్ష్మయ్య, కోట సమ్మయ్య గౌడ్ తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మహాత్మా నగర్ గ్రామంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్ తో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్ రైతులను రాజులుగా చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొంటామని రైతులు పండించి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కని శ్రీవాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనలో మహిళలపై అరాచకలు పెరిగిపోయాయి

**-- మహిళలు చైతన్యం కావాలి**

**-- మహిళా మోర్చా రాష్ట్ర**

**అధ్యక్షురాలు గీతామూర్తి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో మహిళలపై అరాచకలు పెరిగిపోయాయని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో లబ్ధిపొందిన వారందరితో పార్టీ ఆధ్వర్యంలో కోటి సెల్ఫీ కార్యక్రమాన్ని గురువారం తిమ్మాపూర్ మండలం మక్తపల్లి లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్రం అమలు చేస్తున్న ఎన్నో పథకాలు కింది స్థాయిలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం కాకుండా అడ్డుపడుతుందని



ఆరో పించారు. గ్రామంలో ఉన్నటువంటి అంగన్ వాడీ కేంద్రాలను మహిళ కార్యకర్తలు పరిశీలించి సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. మండలం లోని కేంద్ర ప్రభుత్వ మహిళ లబ్ధి దారులందరితో సెల్ఫీలు తీసి నమో ఆప్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ... పార్టీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా కోటి సెల్ఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ రమాదేవి, జిల్లా ప్రధాన కార్య దర్శి గొట్టిముక్కల ఉమా రాణి, కార్యదర్శులు చంద్రకళ, ప్రేమలత, ఈసీ మెంబర్ మాలతి, సిద్ధిపేట నాయకురాలు ఇంద్రాణి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి, జిల్లా ఈసీ మెంబర్ తమ్మిశెట్టి మల్లయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఉపాధ్యక్షులు మార్క హరికృష్ణ గౌడ్, జిల్లా ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి రాజు గౌడ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, మార్క వాణి, దాసరి, విజయ, స్వరూప, మీస సరోజన, లక్ష్మి, కనకలక్ష్మి, శారద, లింగవ్వ, రాజవ్వ, వెంకటేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటూ మండలంలోని పోసానిపేట్, ఇప్పపల్లి, పోతారం, కలిగోట, అంబారిపేట్, దూలురు గ్రామాల్లో భూషణ్‌రావుపేట్ సొసైటీ పరిధిలోని, ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు పాలిట దేవుడని, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయడం గొప్ప విషయమన్నారు. వ్యవసాయాన్ని దండగా అన్న నుండి వ్యవసాయాన్ని పండుగ చేసిన గొప్ప మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సౌజన్య, వైస్ ఎంపీపీ



కిరణ్ రావు, నాయకులు నాగేశ్వర్‌రావు, దేవేందర్, నీరజసత్యనారాయణ, గంగారెడ్డి, వసంతనరేందర్, జలేందర్, సరోజసీతారాం, శ్రీనివాస్, దేవేంద్ర, శిరీషహరిప్రసాద్, గంగరాజం, రఫీ, లక్ష్మి, గంగారెడ్డి, విద్యాసాగర్, నరేష్, గంగాధర్, గంగారెడ్డి, రాజు, నరేష్, రాజేశం, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురాతన మెట్ల బావిని అభివృద్ధి చేస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఉన్న అతిపురాతనమైన మెట్ల బావిని అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. గడిబురుజు ప్రాంతంలోని పురాతన మెట్ల బావిని జిల్లా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్, ఆర్డీఓ వినోద్‌కుమార్‌లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మెట్ల బావి చాలా పురాతన కట్టడమని, ఈ కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్‌లోని బిన్సిలాల్‌పేట్‌లోని మెట్ల బావిని అభివృద్ధి చేసినట్లుగా ఈ మెట్ల బావిని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కమీషనర్ ఎండి.అయాజ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

వీణవంక, ప్రభాత వార్త:

రంజాన్ మత సామరస్యంతో పాటు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని ఎస్ఐ కె. శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం వీణవంక గ్రామ ముస్లీం సోదరులకు గ్రామ సర్పంచ్ నీల కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య



అతిధిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని సూచించారు. రంజాన్ పండుగ మానవులకు మంచి హిత బోధ చేస్తుందని, ప్రతి మానవుడు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలిగి ఉండాలని సందేశమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు అమీనుద్దీన్, మాజార్, నసీర్, యాసిన్, నవాజుద్దీన్, గౌస్, సాహెబ్ హుస్సేన్, ఖలేముద్దీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేశోరాంలో మంత్రి జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు కేశోరాంలో ఘనంగా జరిగాయి. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యాపు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కార్మికులు మంత్రి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, కార్మికులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యాపు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఈశ్వర్ మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన నేతృత్వంలో పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంత్రి కొప్పుల నేతృత్వంలో 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, నాయకులు నారాయణ, రమేష్, దశరథం, పలువురు కార్మికులు పాల్గొన్నారు. అంతకు ముందు కన్నాల కో ఆపరేటీవ్ సొసైటీలో కూడా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఈశ్వర్ పుట్టిన రోజు వేడుకలు జరిగాయి.

# మంత్రి ఈశ్వర్‌ను కలిసిన పాలకుర్తి బిఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్ నేతృత్వంలో మండల బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గురువారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మినిస్టర్ క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ నాయకులు మంత్రిని కలిసి పూలబొకే అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరిన్ని పుట్టి రోజు వేడుకలు జరుపుకోవాలని, పాలకుర్తి మండలానికి ఆయన సేవలు మరిన్ని అందాలని కోరారు.

# కోరుట్ల వార్త

## చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మానుక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. హైదరాబాద్ విశ్వనగరానికి పేరు తెచ్చిన చంద్రబాబు రానున్న రోజుల్లో రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార ్యక్రమంలో నాయకులు ఎనుగందుల శ్రీనివాస్, చందు, మహేష్, విజయ్, నరేందర్, అంజయ్య, జగన్, రాకేష్, సుల్తాన్,మహేష్, నజీర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని గొల్లవాడ అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవ వేడుకలను ఐసీడీఎస్ మెట్‌పల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత సంవత్సరం అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రీ స్కూల్ పిల్లల కార్య క్రమాలను, పిల్లల చేత చేసి చూపించి, పిల్లల మనోవికాసానికి



తోడ్పాడు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తిరుమల దేవి, సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీ టీచర్ పి.విజయ, పుష్పలత, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి అవార్డు సొంతం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన సిహెచ్. సహస్ర, శ్రీకర్, రసజ్ఞలు ఇంగ్లీష్‌లో, విష్ణుప్రియ, పూజశ్రీలు సైన్స్‌లో, హర్షిత్, ఇషాంత్, నిత్యశ్రీ, సహస్రలు గణితంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టలలో ఇలాంటి కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధం చేసి భవిష్యత్తులో ప్రతి సబ్జెక్ట్‌పైన పట్టు సాధించేలా కృష చేస్తున్నామన్నారు. అనంతరం విద్యా ర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభందకారిణి క్యాదర్శి వనపర్తి చంద్రమోహన్, ప్రిన్సిపాల్ నితిన్‌కుమార్, ఆచార్యులు స్పందన, కిరణ్, శ్రీదివ్య, ప్రవీణ్, రజినీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గురువారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో వారు కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాల సాయి రాజ్ ఉన్నారు.

జగిత్యాల వార్త

# అప్రమత్తత ద్వారానే అగ్ని ప్రమాదాలు నివారణ

### అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సిబ్బందికి ఫోన్ చేయాలి

### వేసవి కాలంలో జాగ్రత్తలు పాటించాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అప్రమత్తత తోనే అగ్ని ప్రమాదాలు నివారించ వచ్చని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ వారి ఆధ్వర్యంలో నేషనల్ ఫైర్ సర్వీస్ డే సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 తేది వరకు జరిగే అగ్నిమాపక వారోత్స వాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొని, అగ్ని ప్రమాదంలో వాడే వివిధ పరికరాలు, మోటర్ సైకిల్‌ను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమా దాలు సంభవించడానికి అవకాశం ఎక్కువ అని, వాటిని నివారించడంలో అగ్నిమాపక శాఖ పాత్ర కీలకమైనది.అగ్ని ప్రమాదాల నివారణ విష



యంలో ప్రజలకు అవగాహన తప్పనిసరి.101 నంబర్‌కి ఫోన్ చేయడం ద్వారా అగ్నిమాపక శాఖ త్వరిత గతిన చేరుకొని అగ్ని ప్రమాదాలని నివారించవచ్చు.అగ్ని ప్రమాదాలు నివారించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందు బాటులోకి వచ్చిందని అన్నారు.అప్రమత్తత ద్వారానే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు.అగ్ని ప్రమాదాలు నివారించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు.అప్రమత్తత ద్వారానే అగ్నిప్రమాదాలు నివారించవచ్చు.ప్రమాదాలు సంభవించినప్పుడు వేడి గాలి పొగ పైకి వెళ్తుందని,పొగలో చిక్కుకున్న వారు ముక్కును నేలకు పెట్టడం ద్వారా ఆక్సిజన్ దొరికి ప్రాణాలు కాపాడుకొచ్చిన,ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం అని అన్నారు.ఫైర్ సిబ్బంది ప్రాణాలు లెక్కచేయకుండా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షిస్తారని వారి సేవలను కొని యాడారు ఎమ్మెల్యే.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,అగ్నిమాపక అధికారి కొమురయ్య,సిబ్బంది,కౌన్సిలర్‌లు దాసరి లావణ్య,ప్రవీణ్, బోడ్ల రాజు, ముస్కు నారా యణరెడ్డి, అల్లే గంగసాగర్, తోట మల్లీకార్జున్, కో ఆప్షన్ శ్రీనివాస్, ఆర్టీఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, డిష్ జగన్,కొలగాని సత్యం, కృష్ణరావు, అంజయ్య గౌడ్, యూత్ పట్టణ ప్రధాన కార్యదర్శి



శరత్‌రావు, కూతురు శేఖర్, వంశీబాబు, ఎల్.వెంకన్న, రవీంధర్‌రావు,భాస్కర్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆటపాటల విద్య

### జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ రాణి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆట,పాటల ద్వారా విద్యను అందిస్తామని ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ రాణి అన్నారు.జగిత్యాల పట్టణంలోని 3వ వార్డు చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్.రాణి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో అందించడం జరుగుతుందని వివరించారు.ఆట,పాటల విద్య ద్వారా పిల్లల్లో శారీరక,మానసిక,నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు అసెస్మెంట్ కార్డులు అందించారు.అదే విధంగా 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలతో మంచి అలవాటు, ఆటలు, పాటలు,కథలు,సృజనాత్మక,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి.పవిత్ర, వి.జ్యోతి, పి.సౌజన్య,ఆయాలు,తల్లులు పాల్గొన్నారు.

## రాయికల్ ఎస్సైపై ఎస్పీకి ఫిర్యాదు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

రాయికల్ ఎస్సై కిరణ్‌పై గురువారం రంజిత్ కుమార్ అనే వ్యక్తి జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు.రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్‌కు చెందిన సూతారి రంజిత్ కుమార్ తన భార్యతో ఉన్న గొడవలో కాంప్రమైజ్ కావడానికి అత్తగారింటికి వెళ్లానని ఫిర్యాదు పేర్కొన్నారు.అక్కడ చిన్నపాటిగా గొడవ జరగడంతో స్థానికులు డయల్ 100 ఫోన్ చేశారని అక్కడికి వచ్చిన పోలీసులు స్టేషన్‌కు రావాలని చెప్పారని పేర్కొన్నారు.స్టేషన్‌కు పోగా అక్కడే ఉన్న డిఎస్పీ సమక్షంలోనే కాంప్రమైజ్ కోసం వచ్చామని గొడవ ఏమిలేదని పోలీసులకు రంజిత్ కుటుంబీకులు తెలిపారు.అక్కడే ఉన్న డిఎస్పీ సమక్షంలోనే డయల్ 100 కేసును 2021 సంవత్సరంలో క్లోజ్ చేశారాన్నరు.ఎవరో ఒకరి సిఫార్సుతో తిరిగి 2022లో 8 మందిపై 6 సెక్షన్ల క్రింద చేయని తప్పుకు ఎస్ఐ కిరణ్ కేసు నమోదు చేశాడని ఫిర్యాది రంజిత్‌కుమార్ పేర్కొన్నారు.గురువారం ఎస్పీని కలవగా డిఎస్పీతో విచారణ ఆదేశాలు జారీ చేసినట్లు సుతారి రంజిత్‌కుమార్ పేర్కొన్నారు.

## బడుగుబలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ

*గంగాధర ప్రభాతవార్త:*



బలహీన వర్గాలను బలోపేతం చేయడం తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని తెలుగు దేశంపార్టీ మండల అధ్యక్షులు మార్కాపురం రాజేశం అన్నారు. తెలుగుదేశంపార్టీ అదినేత చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా గంగాధర మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణు, నాయకులు తిరుపతి గౌడ్, నర్సయ్య, పర్శరాములు, రాజేశం, మధు, రాజయ్య, మునిందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆట పాటల విద్య ద్వారానే పిల్లల్లో నైపుణ్యాభివృద్ధి

### జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ఆట,పాటల విద్య ద్వారానే పిల్లల్లో నైపుణ్యా భివృద్ధి జరుగుతుందని జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు.జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో శారీరక,మానసిక ఎదుగుదల వేగంగా ఉంటుందని ఆ సమయంలో ఆట,పాటలతో కూడిన విద్యను పిల్లలకి అందిస్తే వారిలో శారీరక,మానసిక అభివృద్ధితో పాటు ఇతర నైపుణ్యాలు అలవడి వారు చురుకుగా ఉంటారని వివరించారు.అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందిస్తున్న ఆట,పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య భోదన, సిలబస్ గురించి తల్లులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ పిల్లలచే మంచి అలవాట్లు, కథలు, పాటలు,ఆటలు



సృజనా త్మక కార్యక్ర మాలు అందరి ముందు ప్రదర్శింప జేశారు.ఈ సందర్భంగా అంగ న్వాడీ పిల్లల అసెస్మెంట్ కార్డ్స్‌ను తల్లిదండ్రులకు అందిం చారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనంతరం విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు, క్రిస్టియానా, శైలజ,ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యులు శ్రీనివాస మూర్తి, సుగుణ, అంగన్వాడీ టీచర్లు,సంకోజు పద్మరాణి, జమున, శైలజ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

*రామడుగు ప్రభాతవార్త:*



మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో బిజెపి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి జితేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గురువారం పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి హజరై పారిశుద్ధ కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జాడి బాలారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు అయ్యే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. పారిశుద్య కార్మికులకు చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులజీతాలను 19500 పెంచాలని బిజెపి ఎస్సీ మోర్చా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి సర్పంచ్ జుట్టు లచ్చయ్య, బూతు అధ్యక్షులు మొలుగురి రాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ జయంత్, పశ్చిమ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎం. లక్ష్మిరాజం, పశ్చిమ జోన్ కార్యవర్గ సభ్యులు దుర్గం ఆంజనేయులు, ఒబిసి కార్యవర్గసభ్యులు నాగుల వెంకటేష్ గౌడ్, కనుకయ్య పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రతి గ్రామానికి అభివృద్ధి పనులు చేస్తూ,ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో పేదలకు పండ్లు,అన్నపానియాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్యాక్స్ చైర్మన్ల అధ్యక్షుడు డా.రాజసుమన్‌రావు, చందోలి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవరావు,ఎంపిపి శంకరయ్య, జెడ్పిటిసి జలేంధర్,వైస్ ఎంపిపి సత్యం,ఎఎంసి అధ్యక్షులు హన్మండ్లు, ఎఎంసి వైస్ చైర్మన్ లింగారెడ్డి,గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శి తిరుపతి,యూత్ అధ్యక్షులు రవీంధర్, పట్టణ అధ్యక్షులు జలేంధర్,మాజీ ఎఎంసి చైర్మన్ లింగారెడ్డి,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,జిల్లా గ్రంథాలయ సభ్యుడు మారంపల్లి బాబు,ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,సర్పంచులు ఎంపిటిసిలు,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## న్యాలకొండన్నపల్లి వాసికి కేంద్ర ప్రభుత్వం సేవా పథకం

*గంగాధర ప్రభాతవార్త:*



మండల పరిదిలోని న్యాలకొండన్నపల్లి వాసికి విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వం సేవా పథకం అవార్డు ఇచ్చినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం హైద్రాబాద్‌లోని పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్కృష్ణ సేవ పథకం అవార్డు 2022 సంవత్సరానికి ఇచ్చినట్లు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి ఒరుగంటి భోర్గవ్ రామ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒరుగంటి భార్గవ్‌రామ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ నగరంలో శంషాబాద్ విమానాశ్రయం, హైటెక్ సిటీ, ఔటింగ్ రింగురోడ్డు, జీనోమ్ వాలి, ఏర్పాటు చేశారన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు, రక్షిత మంచినీటి పథకం, ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర చంద్రబాబు నాయుడిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ నాయకులు న్యాయవాది సంద్రు విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ ఒరుగంటి పెద్దిరాజ్, నాయకులు సాన రాములు, కందుకూరి తిరుపతి, సాన జలపతి, సిరికొండ తిరుపతి, సాన స్వామి, సందవేని రాజయ్య, ఒరగంటి భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు

## దళితులను ఎమ్మెల్యే ఎప్పుడూ గౌరవిస్తారు

**- దళిత వ్యతిరేకనడం కాంగ్రెస్ నాయకులకు తగదు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*




రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఏనాడూ ఎవరి పట్ల ముఖ్యంగా అగౌరవపరచరని, ముఖ్యంగా దళితులను చాలా గౌరవిస్తారని బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జెవి రాజు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహంకాళి స్వామి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దళిత వ్యతిరేకి అని వ్యాఖ్యానించడాన్ని ఆయన ఖండించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జెవి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు ప్రతి చిన్న విషయాన్ని బూతద్ధంలో పెట్టి పెద్దగా చూపిస్తూ అనవసర ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఉన్న విధంగా పార్టీలు ఏదైనా అందరం సక్యతతో ఉండాలని ఆయన భావించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు తోడేటి శంకర్ గౌడ్, దీటిబాలరాజు, చల్లగురుగుల మొగిలి, పాముకుంట్ల భాస్కర్, దాసరి ఎల్లయ్య, మారుతి తదితరులున్నారు.

## నిజాయితీ నిరూపించుకున్న మున్సిపల్ కార్మికుడు

**-దొరికిన సెల్‌ఫోన్ అప్పగింత**

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



విధి నిర్వహణలో భాగంగా తనకు దొరికిన సెల్‌ఫోన్‌ను పొగొట్టుకున్న వ్యక్తికి అప్పగించి నిజాయితీ నిరూపించుకున్నాడు మెట్‌పల్లి మున్సిపల్ కార్మికుడు. గురువారం పట్టణంలో మున్సిపల్ చెత్త సేకరణ వాహన డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న లంక శ్రీకాంత్ గోల్ హనుమాన్ ఆలయం ఏరియాలో ఉదయం వేళలలో ఆరపేటకు చెందిన సవ్వాజ్ అనే వ్యక్తి ఆదారిలో రూ.18వేల విలువ చేసే తన సెల్‌ఫోన్ పొగొట్టుకున్నాడు. అట్టి సెల్‌ఫోన్ మున్సిపల్ వాహన డ్రైవర్ శ్రీకాంత్‌కు దొరకగా పొగొట్టుకున్న సవ్వాజ్ వ్యక్తి ఫోన్ కొరకువెతుకుతుండగా గమనించి కౌన్సిలర్ చెర్లపల్లి లక్ష్మి రాజేశ్వర్‌గౌడ్ సమక్షంలో ఆధ్వర్యంలో అందజేశాడు. ఫోన్ అందజేసి తన నిజాయితీ నిరూపించుకున్న మున్సిపల్ కార్మికుడు శ్రీకాంత్‌ను కౌన్సిలర్‌తో పాటు పలువురు అభినందించారు.

## లోక్ ఆదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించాలి

**-మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి వినిల్‌కుమార్**

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు గురువారం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నిర్వహించిన నూతన కమిటి పరిచయ కార్యక్రమానికి మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి వినిల్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు, బెంచ్ మధ్య సంబంధాలు కొనసాగించాలని లోక్ ఆదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్‌కేసులు పరిష్కరించాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యాక్షుడు ఒజ్జల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, సభ్యులు కోట రాజరెడ్డి, రాజేంధర్, స్రవంతి, గంగాధర్, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కోడెం సంజీవ్ మూడవ సంస్మరణ సభ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి జిడికె 11వ ఇంక్లయిన్ కార్మికుడు దివంగత కోడెం సంజీవ్ మూడవ సంస్మరణ సభ హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం గని ఆవరణలో జరిగింది. హెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ కోడెం సంజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ గని అధికారుల రక్షణ వైఫల్య కారణంగానే కార్మికుడు సంజీవ్ మృతి చెందాడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తోట వేణు, సుద్దాల కుమారస్వామి, రాంచంద్రా రెడ్డి, సముద్రాల కుమార్, శ్రీకాంత్, మామిడాల రాజేశ్వర్ రావు, కోడెం మల్లీశ్వరీ, సమ్మెట స్వప్న తదితరులున్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

ఈనెల 25న నిర్వహించే భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విఆర్ఎం గార్డెన్స్‌లో నిర్వహించే వేడుకల సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపిపి మారు సాయిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎస్పి ఆధ్వర్యంలో లాడ్జిల ఆకస్మిక తనిఖీ

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్న సమాచారం మేరకు జగిత్యాల జిల్లా ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని లాడ్జిలలో మెట్‌పల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్‌లు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జిలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులను పలు విషయాల గురించి ప్రశ్నించారు. ఈమేరకు ఎస్సై మాట్లాడుతూ అనుమానస్పదంగా ఎవరైనా లాడ్జిలకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## అంగన్‌వాడీ స్కూల్‌లో ఘనంగా ప్రీ స్కూల్ డే

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



మండలంలోని కొనరావుపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలలో 1, 2, 3 సం. పిల్లలకు ప్రీ స్కూల్ డే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులకు ప్రీ స్కూల్‌కు సంబంధించిన ఆట, పాట కథలు, సృజనాత్మకత, బడిసి సంసిద్దత, వివిధ ఆంశాలపై తల్లులకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమది బేగం అవగాహన కల్పించారు. పిల్లలకు పిల్లల అభివృద్ధి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మారు జనార్ధన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## కారు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు గాయాలు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మల్లాపూర్ మండల కేంద్ర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోడల్ స్కూల్ ఇద్దరు విద్యార్థులు గురువారం గాయాలపాలయ్యారు. వివరాళ్లోకి వెళితే...మోడల్ స్కూల్ విడుదల కాగానే రోడ్డుపై బస్సు కోసం నిలబడ్డ సిరిపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు 9వ తరగతి విద్యార్థులను గొర్రెపల్లి నుండి మల్లాపూర్ వైపు వస్తున్న కారు అతివేగంగా ఢీ కొట్టింది. ఇట్టి ప్రమాదంలో శ్రీధర్ అనే విద్యార్థికి కాలు విరిగి ఎముక బయటకు రాగా..మరో విద్యార్థి జశ్వంత్‌కు చెయి విరిగింది.

# అక్రమ మైనింగ్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అక్రమ మైనింగ్ సోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని టిపిసిసి మాజి అధికార ప్రతినిధి ఉమేష్ రావు డిమాండ్ చేశారు. గురువారం జిల్ల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో చీటి ఉమేష్‌రావు మాట్లాడుతూ జిల్లల గ్రామంలో అక్రమ మైనింగ్ సోన్ క్రషర్ అనుమతులు లేకుండా నడిపించడం జరుగుతుందని అరోపించారు. క్షేత్రస్థాయిలో సోన్ క్రషర్ లను పరిశీలించడం జరిగిందన్నారు. గుట్టలను తొలగించడానికి బాంబులను వాడకం జరుగుతుందని అన్నారు. ప్రక్కన ఉన్న వ్యవసాయ కళశాలలకు ఎంతో ముంపు ఉంటుందని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్రషర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి అవినీతి పరులను ప్రోతహించడం జరుగుతుందని అరోపించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకునూరి బాల్‌రాజ్, సాగర్, నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో రొడెక్కిన మహిళలు

## -గర్జనపల్లిలో నిరసన

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**

వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో గురువారం మహిళలు ఖాళీ బిందెలతో రోడెక్కారు. తాగు నీరు సరిపడా రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. బోరు మోటార్‌లు ఎండిపోవడంతో చాల అవస్థలు పడుతున్నామన్నారు. ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. పంచాయతీ పరిధిలోని బోరు బావిని తండాకు చెందిన నాయకుడు వాడుకుంటున్నాడని ఆరోపించారు. అలాగే మిషన్ భగీరథ పైపులకు రంధ్రాలు చేస్తూ పొలాలు పారిస్తున్నారని వాపోయారు.



ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని నీటి ఎద్దడిని నివారించాలని కోరారు. ఈ నిరసనలో భారాస నాయకులే ఎక్కువగా ఉండడం కొస మెరుపు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**



వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం నారా చంద్రబాబు నాయడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూడలి వద్ద కేకు కోసి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి తెదేపా కృషి చేసిందన్నారు. భారాసలోని ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులకు తెలుగు దేశం పార్టీ పెట్టిన భిక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పర్మాల మల్లేశం, ప్రధానకార్యదర్శి ఆకుల మహేందర్‌గౌడ్, నాయకులు కృష్ణ, దుర్గానాయక్, రవి, శంకర్, శ్రీనివాస్, బాబు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ ఐడెంట్ కార్డుల పంపిణి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



సీనియర్ సిటిజన్ ఐడెంట్ కార్డులను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ ఆసోసియెషన్ జిల్లా శాఖ అధ్వర్యంలో గురువారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను భాదించే పిల్లల నుండి భూమిని పొందే హక్కు ఆర్డిఓ, కలెక్టర్‌కు సంపూర్ణ అధికారులు ఇచ్చినందుకు సిరిసిల్ల శాఖ అధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానంలో ప్రవేశించుటకు, రైలు చార్జీల తగ్గింపు ఉన్నందని అన్నారు. ప్రస్తుతం మండేపెల్లిలో ఏర్పాటైన వృద్ధాశ్రమం, ఎల్లారెడ్డిపేటలో డేకేర్ సెంటర్ ప్రారంభించబడ్డాయిని అన్నారు. వృద్ధులకు కోడుకులు బిడ్డలు పోషించి స్థాయిలో ఉన్నటువంటి వారిని అశ్రమంలో చేర్పించేటప్పుడు సంసిద్ధంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనపాల శంకరయ్య, రాములు, అంజనాదేవి, శంకర్, మనోహర్, లక్ష్మయ్య, కౌసల్య, రామచంద్రం దేవదాసు, జ్ఞానోబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ ఖాసీం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఖాసీం విధి నిర్వహణలో భాగంగా చాకచక్యంగా వ్యవహరించి, కరెంటు పోలు ఎక్కిన వ్యక్తికి రెండు చేతులు జోడించి వేడుకొని మరీ మానవత్వాన్ని ప్రదర్శించి పోలు ఎక్కిన వ్యక్తి మనసు ఏమార్చి ఎలాంటి దురదృష్టకర సంఘటన చోటుచేసుకోకుండా అతనిని కాపాడడంతో, ఆ సంఘటన చర్చనీయాంశంగా మారి ప్రజల్లో పోలీసుల పట్ల ఎంతో గౌరవాన్ని, నమ్మకాన్ని పెంపొందించింది. ఇది గమనించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కానిస్టేబుల్ ఖాసీంను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించగా ముస్తాబాద్ ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు స్టేషన్ సిబ్బంది ఖాసీంకు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడకు చెందిన మురళి అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో



ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబానికి సెస్ సహకార సంస్థ ద్వారా రూ.5 లక్షల చెక్కును రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేష్‌బాబు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు పరిశీలన

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, సారంపల్లి, కట్కూర్, మండేపల్లి, తంగళపల్లి, ఓబులాపూర్ గ్రామాలలో ఉపాధిహామీ పనులను సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సుదర్శన్ గురువారం పరిశీలించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆజాద్‌కి అమృత్ మహోత్సవంలో భాగంగా చెరువులను కుంటలను సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సుదర్శన్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఉపాధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జేఈ రాజనర్సు, టీఏలు లక్ష్మణ్, మనోహర్, సుష్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు దేవయ్య, శ్రీనివాస్‌లు తదితరులు ఉన్నారు.




## 10 వార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని 10వార్డు చిన్న బోనాలలో మెప్మా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రం, టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. వరి ధాన్యం అరపోసి, పోల్లు లేకుండ, ప్రభుత్వం నిబందనాల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధరను పోందాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు, రైతు భీమా, రైతుబంధు వంటి పథకాలను అందస్తుందని అన్నారు. ఈ కారక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, రైతు సమస్వయ సమితి మండల అద్యక్షుడు అగ్గి రాములు, ఎండి సత్తర్, శ్రావణ్ రావు, బండరి శ్యామ్, మ్యాన రవి, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని గోపాల్ నగర్ చౌరస్తాలో ప్రౌడ్ ఆఫ్ జోగపూర్ విలేజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం గురువారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగ్గిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లగ్గిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి కాలంలో పాదచారులకు, ప్రయాణికులకు దాహర్తి తీర్చడానికి చలివేంద్రం ఉపయెగపడుతుందని అన్నారు. స్వచ్చంద సంస్థ నిర్వహకులు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, చోప్పదండి అంజన్న, నరేష్, దేవనపల్లి రామకృష్ణ, రాజలింగం, రాజేంద్రప్రసాద్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజి సిఎం చంద్రబాబు నాయుడు 73 జన్మదిన సంర్భంగా సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ దయాకర్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి స్థానిక దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో నారా చంద్రబాబు నాయుడు పాత్ర కీలకం అన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ సూర్య నాయక్, నారాయణ, బాలవ్వ, స్నేహ్న రెడ్డి, రాజిరెడ్డి, సత్తయ్య, శేషాచలం, బాలరాజు, నారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దళితు బంధు పథకంతో 10వేల మంది వ్యాపారవేత్తలుగా ఎదిగారు

- అవకాశాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారవేత్తలుగా రాణించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని రెవెన్యూ గారెన్స్‌లో నిర్వహించిన ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రదర్శనలు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రభుత్వం పరిశ్రమ స్థాపనకై మిషనరీ కొనుగోలుకు 35 శాతం సబ్సీడీ ఇస్తున్నందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సాధినేం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా రాణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకంతో పదివేల మంది లబ్ధిదారులు వ్యాపారవేత్తలుగా ఎదిగారన్నారు. షాపులో సేల్స్‌మెన్‌గా ఉన్నవారు యజమానులయ్యారని, క్లీనర్లు, డ్రైవర్లుగా ఉన్న వారు ఓనర్లు అయ్యారని, బేకరీ షాప్‌లో ఉన్న వారం సొంతంగా బేకరీ షాప్ పెట్టుకొని ఇంకా 5 బేకరీ షాపులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలతో చిన్న చిన్న పరిశ్రమల యూనిట్లను నెలకొల్పి లబ్ధి పొందాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ పెద్ద వ్యాపారులుగా కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, డిఆర్డిఓ శ్రీలత, మెప్మా పిడి బి.రవీందర్, నాబార్డ్ ఏజిఎం, ఫుడ్ ప్రాసెసింగ్ మేనేజర్ కృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింగరావు, సెక్రెటరీ గణపతి పాల్గొన్నారు.

# లొంగిపోయిన నక్సలైట్స్‌కు ఇచ్చిన భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు లాక్కుంటున్నారు

- సీఎల్పీ నేత భట్టీ విక్రమార్క



**కాల్వ శ్రీరాంపూర్, ప్రభాత వార్త** వైయస్ రాజశేఖర్ రెడ్డి సిఎం అయిన తర్వాత నక్సలైట్స్‌తో చర్చలు జరిపితే నక్సలైట్స్ 104 తీర్మానాలు ఇస్తే అందులో 94 తీర్మానాలను సిఎం కేసీఆర్ చట్టసభల్లో పాస్ చేయించి లొంగిపోయిన నక్సలైట్లకు గతంలో భూములు ఇస్తే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లొంగిపోయి పునరావసంలో ఉన్న వారి నుంచి ధరణి పేరిట భూములు అన్ని లాక్కొని వాళ్ళను సిఎం కేసీఆర్ ఇబ్బందికి గురి చేస్తున్నారని సీఎల్పీ నేత భట్టీ విక్రమార్క అన్నారు. అంతర్గాం మండలంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో సీఎల్పీ నేత భట్టీ విక్రమార్క మాట్లాడుతూ.... లొంగిపోయిన నక్సలైట్లు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను ధరణి పేరిట లాక్కుంటున్నారని లొంగిపోయిన నక్సలైట్లు మొరపెట్టుకున్నారని, కాల్వ శ్రీరాంపూర్ 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి చేయాల్సి ఉండగా వారు పడకలకే ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆరు పడకల గదుల ఆసుపత్రికి కుదించారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన ఈ రాష్టంలో నియోజకవర్గంలో ఇసుక మట్టీ మాఫియా నడుస్తుందని ప్రజల సహజ వనరులను దోచుకుంటున్నారని అన్నారు. సిఎం కేసీఆర్ ఈ పాదయాత్రలో మూడు లేఖలు రాశాను అన్నారు. ఈ రాష్టంలో పోడు భూములు అటవీ భూములు అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చి అర్హులకే ఇవ్వాలన్నారు. బొగ్గు బావులకు ప్రైవేటు పరం చేయకుండా బొగ్గు బావుల ఉద్యోగాలు స్థానికులకే కేటాయించాలని అన్నారు. ఈ రాష్టంలో 54 శాతం బడుగు, బలహీన వర్గాలు ఉన్నాయని సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చి వారికి రాష్ట బడ్జెట్‌లో కేటాయించాలని సిఎం కేసీఆర్ కు మూడు లేఖలు పంపించినట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి ఎండనీయకుండా రెండు పంటలకు సాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ ఠాగూర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు, మాజీ జడ్‌పిటిసి గోపగాని సారయ్య గౌడ్, ఓదెల జడ్‌పిటిసి గంట రాములు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

-కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాకు తలమాణికంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. గురువారం కరీంనగర్ శివారులో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యంలో ఉన్న కరీంనగర్ జిల్లా ప్రగతిని అంతకంతకు పెంచుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యాటక రంగాన్ని ఆకర్షిస్తూ, ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. నిర్ణీత సమయంలో అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. డైనమిక్ లైట్ల పనులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు చివరదిదశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ, ఈఈ సాంబాశివరావులు, అర్బన్ తహసిల్దార్ సుధాకర్, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ఉండే నిప్పులాంటి పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ

- బీజేపీని గద్దె దించే వరకు వామపక్షాల పోరాటం ఆగదు
- ప్రజాచైతన్య యాత్రలో సీపీఐ జాతీయ నాయకులు చాడ

**చిగురుమామిడి, ప్రభాతవార్త** భారత కమ్యునిస్టు పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర గురువారం రోజున చిగురుమామిడి చేరుకొంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండు ఆవరణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు మండంలోని 17గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీపై ప్రేమతో ఎండను సైతం లెక్క చేయకుండా హాజరయ్యారు. రైతు సంఘం జిల్లా నాయకులు అందె స్వామి అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు గడప గడపకు సీపీఐ నినాదంతో ప్రజా చైతన్య యాత్ర బయల్దేరిందని అన్నారు. ఈ యాత్రలో ప్రతి గ్రామాన పాలకుల వైఫల్యాలను ఎత్తి చూపుతూ ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్‌పరం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. అలాగే ఈ ప్రాంతానికి వరద కాలువ సాధన కోసం పోరాటం చేసింది సీపీఐ పార్టీ అని అన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పౌరుడి బ్యాంకు ఖాతాల్లో 15లక్షల రూపాయలు జమ చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. భారత కమ్యునిస్టు పార్టీ తిరిగి పూర్వ వైభవం తీసుకురావడంలో ప్రతి ఒక్కకు కృషి చేయాలని, చిగురుమామిడి కంచు కోటలో మరొక్క సారి పాగా వేయాలని సీపీఐ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, పెద్దపల్లి కార్యదర్శి తాండ్ర సదానందం, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, కొయ్యడ సృజన్‌కుమార్, గూడెం లక్ష్మి, నాయకులు చాడ శ్రీధర్‌రెడ్డి, ముద్రకోల రాజయ్య, తేరాల సత్యనారాయణ, శ్రీమూర్తి రమేష్, గోలి బాపురెడ్డి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దోపిడీకి ఎగబడ్డ బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు

- సిఎల్‌పి నేత భట్టి - కాల్వ శ్రీరాంపూర్‌లో పీపుల్స్ మార్చ్



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పక్కన బెట్టి దోపిడీకి ఎగబడ్డారని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ 34వ రోజు గురువారం పెద్దపల్లిలోని కాల్వశ్రీరాంపూర్ మండలంలో కొనసాగింది. గంగారం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కాల్వ శ్రీరాంపూర్, ఇప్పల్లపల్లి, మల్యాల మీదుగా కొనసాగింది. భట్టి పాదయాత్ర కాల్వశ్రీరాంపూర్‌కు చేరుకోవడంతో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ కార్మికుల సమస్యలను భట్టి అడిగి తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క వలలు ప్రదర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రాష్టంలో ప్రభుత్వం అన్ని వనరులు, చివరకు పీల్చే గాలిని కూడా అమ్ముకుంటుందని అన్నారు. అమరవీరుల బలిదానాలకు స్పందించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట సంపదను దోచుకు తింటున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కూలీలకు కూలీ బందు ఏర్పాటు చేసి 12వేల రూపాయలను అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ ప్రాంతంలో ఇసుక, మట్టి, చివరకు విద్యను కూడా అమ్ముకుంటున్నాడని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకుండా ఆయన విద్యా సంస్థల్లో విద్యార్థులు చేరేలా చేస్తున్నాడని ఆరోపించారు. పేద పిల్లలకు ఎమ్మెల్యే తన విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించాలని, లేకపోతే విద్యా సంస్థలను మూసివేయాలని అన్నారు. మహిళా సంఘాలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అనేక పథకాలను అమలు చేస్తామని, కూలీలకు కూలీ బంధు ఏర్పాటు చేస్తామని, రైతులకు రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాణిక్యం సింగ్, మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, జడ్పిటిసి గంట రాములు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మునీర్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులున్నారు.

# మినీ స్టేడియం పనులను ఆగస్టుకల్లా పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి..

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**వేములవాడ, ప్రభాతవార్త :** మినీ స్టేడియం పనులను ఆగస్టుకల్లా పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణంలో రూ.5 కోట్లతో అయ్యప్ప దేవాలయం సమీపంలో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగంగా చేపట్టేందుకు టిఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ విరూపాక్ష, సహాయ ఇంజనీర్ శ్రీకాంత్‌లను ఆదేశించారు. ఇప్పటికే మినీ స్టేడియంలో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, ఫుట్‌బాల్‌లాంటి క్రీడా కోర్టులను సిద్ధం చేయాలన్నారు. డార్మెటరీల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇండోర్ స్పోర్ట్స్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. స్టేడియం లోపల సింథటిక్ ట్రాక్‌ను సిద్ధం చేయాలన్నారు. క్రీడాకారులకు కోచ్‌లకు రక్షిత తాగునీరు అందించేందుకు మినరల్ వాటర్‌ప్లాంట్‌ను సిద్ధం చేయాలన్నారు. రాత్రిపూట కూడా ఆడుకునేలా లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. క్రీడానేపథ్యంగా ప్రవేశమార్గం ఆర్చ్‌ను ఆకర్షణీయంగా నిర్మించాలని చెప్పారు. నిర్మాణ అగ్రిమెంట్‌ను త్వరగా పూర్తిచేసుకొని ఇండోర్, ఔట్‌డోర్ పనులను వేర్వేరుగా ఏకకాలంలో చేపట్టి నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది పని తీరు ప్రశంసనీయం



- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలో అగ్నిమాపక సిబ్బంది పని తీరు ప్రశంసనీయని ప్రజలలో అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు బాగున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కొనియాడారు. గురువారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా పెద్దపల్లి అగ్నిమాపక కేంద్రంలో ప్రజల సందర్శనార్థం నిర్వహించిన అగ్ని మాపక పరికరాలు, వాహనాల స్టాల్స్ ను సందర్శించి ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది రాత్రింభవళ్లు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడుతున్నారని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించి విజయవంతంగా వారోత్సవాలు నిర్వహించారని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్టాల్స్ ను ఎమ్మెల్యే సందర్శించి వాటి పని చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ పొందిన ఎం.మల్లయ్య, ఎండి.నిజామోద్దిన్, బి.నరసింహాచారిలకు ఎమ్మెల్యే పూలదండలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సెలర్ బిక్షపతి, శ్రీక్రిష్ణ ఆసుపత్రి మెనేజ్మెంట్ చాడ వెంకట రెడ్డి, అదనపు ప్రధాన అగ్నిమాపకుడు ఎండి.సిరాజుద్దీన్, వాహన చోధకుడు జి.శ్రీనివాస్, పి.చంద్రయ్య, అగ్నిమాపకులు కె.శ్రీనివాస్, బి.శ్రావణ్ కుమార్, పి.మనోహర్, ఎం.ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

# ఘనంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**వెల్గటూర్,ప్రభాతవార్త :** రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 64వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్గటూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీనేతలు,అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.వెల్గటూర్ మండల కేంద్రంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను పార్టీ మండల శాఖ అధ్యక్షత ప్రధాన కార్యదర్శులు చల్లూరి రామచంద్రం గౌడ్,జూపాక కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జెడ్పిటిసి బి.సుధారామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,హాజరై పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్‌కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోరుకునే గొప్ప మహానేత ధర్మపురి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా,మంత్రిగా ప్రాతినిధ్యం వహించడం ప్రజల అదృష్టమన్నారు.ఇలాంటి మహానాయకుడు కోటికోనూటికో ఒక్కరు ఉంటరు.ఇలాంటి గొప్ప నాయకుని నాయకత్వాన్ని బలపర్చి,వచ్చే ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గంలో విజయకేతనం ఎగిరే దిశగా సమిష్టి కృషితో పోరాడాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో రంగు తిరుపతి,నర్సింగారావు,మద్ది మురళి,కొప్పుల సాగర్, బోడకుంటి రవేష్, కొప్పుల సురేష్,సుధాకర్‌రావు,బిడారి శ్రీనివాస్, తిరుమలచారి, గాజుల బనేష్,భరత్,గాజుల సుమన్,మద్ది సుకన్య, ద్యావనపల్లి శివరాజం తదితరులు పాల్గొన్నారు. కిషన్‌రావుపేటలో....




మండలంలోని కిషన్‌రావుపేట గ్రామంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షుడు భోగే రాజయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్‌కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమురయ్య, ఉపసర్పంచ్ పుదరి రాజేంధర్,ఎంపిటిసి సప్ప జ్యోతి రాజు, ప్రధాన కార్యదర్శి అల్లునూరి సత్యం,మండల బిసెల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్, మాజీ ఎంపిటిసి మాచర్ల వజ్ర రాజేంధర్, నైనాల మల్లారెడ్డి, తాళ్లపల్లి సత్తయ్య,కల్లు నారాయణ, మొుకెనపల్లి శంకర్, నైనాల అజయ్,పిట్టల నాని,కీకల ఆదిత్య, అన్నామనేని వెంకటేశ్వరావు, తరాల చంద్రయ్య,గౌరు తిరుపతి,కండ్లే శ్రవణ్‌కుమార్, ద్యావనపల్లి రవేష్,తాళ్లపల్లి లక్ష్మణ్,అనిల్,తరాల శేఖర్, తరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఆత్మహత్యగా చిత్రీకరించిన కేసు.... నేడు హత్యగా నిర్ధారణ

- చాకచాక్యంగా కేసును చేధించిన జమ్మికుంట పోలీసులు
- కేసును చేధించిన సిబ్బందిని అభినందించిన ఏసిపి వెంకట్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** అనుమానస్పదంగా మృతి చెంది ఆత్మహత్యగా చిత్రీకరించి ఆత్మహత్యగా నమోదైన కేసును జమ్మికుంట పోలీసులు చాకచాక్యంగా చేధించి హత్యగా నిర్ధారించారు. హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. కేసు వివరాల్లోకి వెళితే ఈ సంవత్సరం జనవరి 13వ తేదిన జమ్మికుంట ఉప్పల్ రైల్వే స్టేషన్ మధ్యలో రైల్వే ట్రాక్ పై ఒక గుర్తు తెలియని మృత దేహం కనిపించగా రైల్వే పోలీసులు శవాన్ని పంచనామా చేసి మృతుడి తల్లి పోలోజు కవితకు అప్పగించారు. అయితే మృతుడు పోలోజు రమేష్ మృతి పై తనకు అనుమానాలు ఉన్నాయని మృతుడు పోలోజు రమేష్ మృతిపై తనకు అనుమానాలు ఉన్నాయని మృతుడి తల్లి పోలోజు కవిత రైల్వే పోలీసులకు దరఖాస్తు చేయగా రైల్వే పోలీసులు ఆ కేసును కరీంనగర్ సిపికి బదిలీ చేశారని ఏసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. సిపి ఆదేశాల మేరకు ఆ కేసును హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆదేశాలతో జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ తమ సిబ్బందితో పునర్విచారణ జరిపి హత్య చేసిన నిందితులను చాకచాక్యంగా పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వివరాలలోకి వెళితే మృతుడు పోలోజు రమేష్ (25) చిట్యాల మండలం వెంకట్రావు పల్లి గ్రామ నివాసి అతనికి ఇల్లందకుంట మండలం కనపర్తి గ్రామానికి చెందిన కంచం రజితతో వివాహేతర సంబంధం ఉన్నదని ఈ విషయం తెలుసుకున్న రజిత భర్త రమేష్ మృతున్ని ఎన్నిసార్లు మందలించిన తన పద్ధతి మార్చుకోకపోగా తరచూ వెంకట్రావు పల్లి నుండి కనగర్తి గ్రామానికి రావడంతో ఎలాగైనా మృతుడు పోలోజు రమేష్ ను చంపాలని నిర్ణయించుకుని తన భార్య రజితతో అతనికి ఫోన్ చేపించి ఇంటి



దగ్గర ఒక్కదాన్నే ఉన్నాను రమ్మని చెప్పి అతనికి మద్యం తాగించి కంచం రజిత, కంచం ఓదెలు, రుద్రవీణ, దేవేందర్, కంచం రమేష్ నలుగురు కలిసి పోలోజు రమేష్ నుగొడ్డలితో తలపై కొట్టి అతడు మృతి చెందిన తర్వాత ఆ మృతదేహాన్ని జమ్మికుంట ఉప్పల్ రైల్వే ట్రాక్‌పై పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని ఏసిపి తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన జమ్మికుంట పోలీసులు చాకచాక్యంగా నిందితులను పట్టుకుని గురువారం అరెస్టు చేసి కోర్టుకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసును చాకచాక్యంగా చేధించిన సిఐ బి. రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, రాజేశ్వర్ రావు, ప్రవళిక, కానిస్టేబుళ్ళు సురేందర్, హోంగార్డు సౌజన్య, టెక్నికల్ టీం విద్యాసాగర్, ఎండి. అమీర్ పాషాలను ఏసిపి వెంకట్ రెడ్డి అభినందించారు. ఈ కేసును చేధించిన సిబ్బందికి సిపి చేతుల మీదుగా రివార్డు ప్రశంస పత్రాలను అందజేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి ఫోటో ఆర్ట్ పెయిటింగ్ గీసి అంకితమిచ్చిన ప్రముఖ చిత్రకారుడు ప్రభు

- ప్రభును అభినందించిన ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) భారత రాష్ట్ర సమితి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమితులైన సందర్భంగా శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డిని గురువారం హుజురాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి తను గీసిన ఆయన ఫోటో ఆర్ట్ పెయింటింగ్ ను బహుకరించారు. తన ఫోటో పెయింటింగ్ ను చూసి శాసన మండలి సభ్యులు ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ఆనందించారు. ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) ను ప్రత్యేకంగా అభినందించారు. భారత రాష్ట్ర సమితి యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, ఇనుగాల సతీష్, సప్పి రజనీకర్, ఇనుగాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించాలి

- మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి వినిల్‌కుమార్



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు గురువారం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నిర్వహించిన నూతన కమిటి పరిచయ కార్యక్రమానికి మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి వినిల్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు, బెంచ్ మధ్య సంబంధాలు కొనసాగించాలని లోక్ ఆదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్‌కేసులు పరిష్కరించాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యాక్షుడు ఒజ్జల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, సభ్యులు కోట రాజరెడ్డి, రాజేంధర్, స్రవంతి, గంగాధర్, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని పనులను ప్రతిరోజు అధికారులు పరిశీలించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశించారు.జగిత్యాల పట్టణంలో హనుమాన్ ఆలయం నుండి కండ్లపల్లి రోడ్డు వరకు 23 లక్షలతో బిటి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా పనులు త్వరితగతిన,నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం 15వ వార్డుకి చెందిన బిఆర్ఎస్ నాయకులు కండెల గంగాధర్ తండ్రి చిన్న గంగయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు కూతురు పద్మ,తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,కూతురు శేఖర్,వంశీబాబు పాల్గొన్నారు.



# సొంత స్థలం ఉంటే ఇంటికి మూడు లక్షల హామీ ఏమాయే..?

**మల్యాల, ప్రభాత వార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత మాటలతో అమలుకు నోచుకుని వాగ్ధానాలు చేసి అమాయక కుటుంబాలతో ఆటలాడుకుంటున్నారని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు,పట్టణ అధ్యక్షులు జనగాం రాములు, బూత్ కమిటి అధ్యక్షులు తాటిపాముల శ్రీకాంత్, సంకుర్తి వేణుగోపాల్, బండారి రాజు, బిజెవైఎం ఉపాధ్యక్షులు చిన్న సందీప్ విమర్శించారు. గురువారం వారు మాట్లాడుతూ.... నిరుపేదలకు సొంత జాగా ఉంటే ఇల్లు నిర్మాణానికి 3 లక్షలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంత వరకు దాని ఊసే లేదని, ఎన్నికల సమయం ఐదు నెలలు ఉండగా ఈ పథకం ఎలా అమలు సాధ్యం అవుతుందని వారు ప్రశ్నించారు. ఈలోగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తే మళ్ళీ పథకం మూలకు పోయినట్టేనని ఒక వేళ అమలు చేసిన లబ్ధిదారులు ఇంటి పునాది లోపే ఆగిపోయేప్రమాదం ఉందన్నారు. దీంతో వారు అప్పుల పాలై ఆర్ధిక బాధలు మోసే పరిస్థితి ఉంటుందని ప్రభుత్వం ఓట్ల కోసమే జిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఏటా పదివేల కోట్ల నిధులతో ఆయుష్మాన్ భారత్‌లాంటి పథకాన్ని



ప్రవేశపెడతే తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీకి బడ్జెట్ లో నిధులు లేక కుంటి పడిపోయిందని, 108 సేవలు మూలకు పడ్డాయని, ఎనిమిదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి , కేజీ టు పీజీ, నిరుద్యోగ భృతి, బిడీ పెన్షన్, 57 ఏళ్ళ వృద్ధులకు పెన్షన్, కౌలు రైతులకు రైతుబంధు లాంటి అవకాశాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

# సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలి

**- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సిఎల్పీ నేత భట్టి విక్రమార్క జమ్మికుంట మండలంలో నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ అన్నారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో సిఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క పాదయాత్ర హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా గురువారం రాత్రి గుంపుల బ్రిడ్జీ వద్ద బస చేస్తారని తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు పాదయాత్ర హుజురాబాద్ నియోజకవర్గంలో మొదలవుతుందని తనుగుల ఎక్స్ రోడ్ తనుగుల, గంద్రపల్లి, నాగంపేట రైస్‌మిల్‌లో భోజన విరామం ఉంటుందని తెలిపారు. తర్వాత శాయంపేట, ధర్మారం, కొత్తపల్లి (జమ్మికుంట), శాంతినగర్ కాలనీ ( మడిపల్లి రోడ్) రాత్రి బస ఉంటుందని తెలిపారు. 22 శనివారం రోజున ఉదయం 7 గంటలకు పాదయాత్ర ప్రారంభం శాంతి నగర్‌కాలనీ నుండి ప్రారంభమై మడిపల్లి, అంకుషాపల్లి మీదుగా కమలాపూర్ మండలంలో ప్రవేశించి భీంపల్లి ఎక్స్ రోడ్ వద్ద భోజన విరామం ఉంటుందని తెలిపారు. తర్వాత కమలాకర్ మండలంలో పాదయాత్ర ప్రవేశిస్తుందని తెలిపారు. ఉప్పల్, కమలాకర్ ఫంక్షన్ హాల్‌లో రాత్రి బస ఉంటుందని తెలిపారు. 23న రంజాన్ పండుగ సందర్భంగా విరామం. 24 సోమవారం రోజున ఉదయం 7 గంటలకు పాదయాత్ర ప్రారంభమై కమలాకర్ ఫంక్షన్ హాల్ నుండి పాదయాత్ర ప్రారంభమై కానిపర్తి, శంభునిపల్లి, గుంటూరుపల్లి, ఆరెపల్లి, బావుపేట రైల్వే ట్రాక్ వద్ద బస ఉంటుందని తెలిపారు. బావుపేట గ్రామం నుండి బావు పేట్ ఎక్స్ రోడ్ ఎల్లాపూర్, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో రాత్రి బస ఉంటుందని తెలిపారు.

# కారోబార్లు, సిబ్బంది సమస్యలపై సమ్మె నోటీస్ అందజేత



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామ పంచాయితీ కారోబార్లు, సిబ్బంది యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీలలో పనిచేస్తున్నటువంటి కారోబార్లు, సిబ్బంది అందరూ బుధవారం రోజున హైదరాబాద్‌లోని కమిషనర్ హనుమంతారావుకు సమ్మె నోటీస్ ఇచ్చినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గాదరబోయిన సంతోష్, ప్రధాన కార్యదర్శి బింగి గణేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కారోబార్లను, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం 21,500 కల్పించాలని, పనిచేస్తున్న అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు ప్రభుత్వ ఖాతా నుండి సిబ్బంది ఖాతాల్లోకి నేరుగా పంపాలని, ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సిబ్బంది చనిపోయిన కుటుంబాలలో అదే కుటుంబంలో మరో కుటుంబ సభ్యుడికి ఉద్యోగ ఆవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. పై సమస్యలు పరిష్కరించపోతే సమ్మె బాట తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు చిలుక మారుతి, సంయుక్త కార్యదర్శి జంబోతుల సాయన్న, గౌరవ అధ్యక్షులు అక్కనపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరాలు

**- సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తున్నాయని సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి అన్నారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జమ్మికుంట నందు గురువారం పోషకుల సమావేశం ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ.... శ్రీ సరస్వతి శిశు మందిరాలు ఇంగ్లీష్ మీడియం లోను మెరుగైన విద్యను అందిస్తూ సమాజంలో ముందున్నాయని, తల్లిదండ్రులు ఆచార్యులకు సహకరించాలని కోరారు. అలా సహకారం అందిస్తే ఇంకా ముందుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య, ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు సందిరి సారంగపాణి, గర్రెపల్లి నిరూపమ, దొంతుల రాజ్ కుమార్, ఆచార్యులు చిలువేరు పద్మ, కలవల అనిల్, తల్లిదండ్రులు (పోషకులు) రాఘవేందర్, శివ కుమార్, మైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆట పాటలతో కూడిన విద్య అంగన్‌వాడీ కేంద్రాలతో సాధ్యం



**మల్యాల, ప్రభాత వార్త:**

చిన్నారులకు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో క్రమశిక్షణ కలిగిన విద్య అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే అందుతుందని జగిత్యాల జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాలకు కు చెందిన అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులతో పూర్వ ప్రాథమిక విద్యపై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న సేవలపై 3 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులతో విభిన్నమైన వేషధారణలతో ఆటపాటలతో కలిగిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. అంగన్‌వాడీ చిన్నారులకు కేంద్రాల ద్వారా మానసిక, శారీరక అభివృద్ధితో పాటు భాష అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడుతున్నట్లు వివరించారు. మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ మాట్లాడుతూ.... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు కిషోర బాలికలకు, గర్భిణీలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని, పౌష్టికాహారంపై అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అనంతరం చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిడిపివో నర్సింగరాణి, సూపర్‌వైజర్లు పవిత్ర రాజశ్రీ, మమత, ఉమా, జ్యోతి, మహేశ్వరి, సుభద్ర, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ లక్ష్మణ్, మధుతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ తాపీ కార్మిక సంఘం వార్షికోత్సవ వేడుకలు

**- సీనియర్ తాపీ కార్మికులకు సన్మానం**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** నేతాజీ తాపీ కార్మిక సంఘం 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేతాజీ తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు బిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ తాపీ కార్మికులను నేతాజీ తాపీ కార్మిక సంఘం నూతన కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ.... నూతన కార్యవర్గ కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. గృహ నిర్మాణాలను తాపీ కార్మికుల కృషి చాలా గొప్పదని అన్నారు. కార్మిక సంఘం ఏర్పాటు చేసుకుని 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. 40 సంవత్సరాలుగా తాపీ కార్మికులుగా పనిచేస్తున్న సీనియర్ తాపీ కార్మికులను సన్మానించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి శనిగరపు తిరుపతి, వెంకట్ రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాను శుభ్రం చేయించిన మున్సిపల్ కమీషనర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల ఈద్గాను జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ గురువారం మున్సిపాలిటీ కార్మికులతో శుభ్రం చేయించారు. ముస్లీం మైనార్టీలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద చెత్త చెదారం లేకుండా ముళ్ళ పొదలను తొలగించి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలి

**- అల్లాదీవెనలతో అందరు బాగుండాలి**
**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి**

మంథని ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని అల్లాదీవెనలతో అందరు బాగుండాలని బిఆర్ఎస్ రా ష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం మంథని పట్టణంలోని మసీదు వద్ద ముస్లిం సోదరులకు ఆయన 250 ముస్లిం కుటుంబాలకు ఆయన స్వంత ఖర్చులతో రంజాన్ చీరలతో పాటు చక్కర, సేమియా, ఖర్జూరాలను అందించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తన వ్యక్తిగతంగా చిరుకానుక అందిస్తున్నామని అల్లా దీవెనతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. ముస్లింల ప్రార్థనలతో ముఖ్యమంత్రి కెసిఆర్ నిండునూరేళ్ల అయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోనిముస్లింల ఆశీర్వాదంతో కెసిఆర్ భారత దేశ ప్రధాని కావాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని మతాల వారి పండుగలను బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ముస్లింల ఆడబిడ్డలకు షాదీముబారక్ కింద రూ.1,00,116 కానుకగా అందిస్తుందని ఆయన అన్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం సబ్సీడీ రుణాలు, మైనారీ ్ట స్టడీ సర్కిల్స్, శిక్షణ ఉపాధి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా విద్యాపరంగా మైనార్టీలకు 160 పాఠశాలలను ఏర్పాటు చేసి మైనార్టీకు ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్పు అందిస్తుందన్నారు. అదేవిధంగా ప్రజల ఆశీర్వాదం తనపై ఉంటే ప్రజలందరికి మరింత సేవ చేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# నాగారంలో నివేశన స్థలాలతో పాటు ఇండ్లను రివిజన్ చేయాలి

**- గ్రామసభలో తీర్మాణం**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని నాగారం గ్రామంలోని పాత నాగారం గ్రామ కంఠాన్ని రద్దు చేసి ప్రస్తుత ప్రజలు నివసిస్తున్న నివేశస్థలాలను ఇండ్లను వెంటనే రివిజన్ చేయాలని గ్రామ సభలో తీర్మాణం చేస్తు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాగారం గ్రామ సర ్పంచ్ బూడిద మల్లేశ్ అద్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పలు తీర్మాణాలను చేశారు. రివిజన్ కాకపోవటంతో గ్రామంలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామంలో నూతన గృహాలను నిర్మించుకోలేకపోతున్నారని సర్పంచ్ తెలిపారు. నూతన గృహాలకు బా ్యంకుల నుండి రుణాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా స్వంత ఇంటిని అమ్మటం కాని కొనుగోలు చేయటం కాని చేయలేకపోతున్నారని ఆయన అన్నారు. జివో నంబర్ 58,59 ప్రకారం లబ్దిదారులకు జారీచేసిన డిమాండ్ నోటీసులలో చెల్లించవలసిన మొత్తం విలువ మార్కెట్ రేటుకు సమానంగా ఉందని పేద ప్రజలు ఇంతమొత్తాన్ని చెల్లించలేకపోతున్నారని ఆయన అన్నారు. నామమాత్రపు ఫీజుతో ప్రజలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఆయన తీర్మాణం ద్వార ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయితీ ఊఎఫ్ఎంఎస్‌లో జనరేట్ చేసిన చెక్కులునేటికి పాస్‌కాలేదని గ్రామపంచాయితీ అవసరాల నిమిత్తం తెచ్చిన వస్తువుల డబ్బులు చెల్లించాలని వ్యాపారులు ఒత్తిడితీసుకవస్తున్నారని ఆయన అన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే గ్రామపంచాయతీ అత్యవసర సేవలను నిలిపివేయవలసి వస్తుందని ప్రజలకు తెలిపారు. దీనిపైన రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రానికి లేఖరాయనున్నట్లు ఆయన తెలిపారు. 58,59 జివో నంబర్‌కు అర్హులైన లబ్దిదారులు ఈనెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ బాస్కర్‌రెడ్డి, వార్డు సభ ్యలు కార్యదర్శి అనిల్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



శాతవాహన విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ ప్రథమ సెమిస్టర్ ఫలితాలలో శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. బికాం సిఎ విభాగంలో ముత్యాల సాయి నిశాంక్ 8.71తో ప్రథమ స్థానంలో, పల్మూరి నవ్య 8.54తో ద్వితీయ స్థానంలో, బిఎస్సీ బిజెడ్సి విభాగంలో అర్కుటి సంధ్య 8.45తో ప్రథమ స్థానం, మేకల వైష్ణవి 8.29తో ద్వితీయ స్థానం, బిఎస్సీ ఎంపిఎస్‌సిలో గుండారం మౌనిక 8.4తో ప్రథమ స్థానం, సామ తబస్సు మ్ 7.84తో ద్వితీయ స్థానం సాధించారు. డిగ్రీ ప్రథమ సెమిస్టర్‌లో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీవాణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక డిక్షనరీలు ప్రదానం చేసి అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అడిచర్ల శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలో ఇద్ద రు డిపెండెంట్లకు యాజమాన్యం ద్వారా జారీ అయిన కారుణ్య ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను గురువారం జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్ అందజేశారు. వారికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ ను అందించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్స నల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, సీనియర్ పర్స నల్ అధికారి వంశీధర్ తదితరులున్నారు.

## ఘనంగా మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కమాన్‌పూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు మంత్రి కొప్పుల జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చ లేని నాయకుడు మంత్రి కొప్పుల ఈశ్వర్ అని అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనెకుమార్, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌లు అత్తె లలితా చంద్రమౌళి, నెత్తెట్ల మహేందర్, గాదం స్రవంతి, ఎర్రం శారద, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూరాకుల ఓదెలు, పప్పు చంద్రమౌళి, బేధ సంపత్, సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అల్లాడి పాపారావు తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం దరియాపూర్ గ్రామానికి చెందిన కల్వచర్ల రాజ్‌కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా రాజ్‌కుమార్‌కు 10వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కావడంతో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు చెక్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాపల్లి రాజయ్య, మండల కిషన్ రెడ్డి, కలవేన చేరాలు, మల్లయ్య, వార్డు సభ్యులు కల్వచర్ల సమ్మయ్య తదితరులున్నారు.




## బంగారు పతకం సాధించిన సింగరేణి ఉద్యోగి బిడ్డను అభినందించిన జిఎం

మంథని,(రామగిరి) - ప్రభాతవార్త



సింగరేణి సంస్థలోని అడ్రియాల లాంగ్‌వాల్ గనిలో హెడ్ ఓవర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అన్నపురెడ్డి రవిందర్‌రెడ్డి కూతురు ప్రవల్లిక ఇండియాన్ ఇమ్మ్యునాలోజికల్ లిమిటెడ్‌లో గోల్డుమెడల్ సాధించగా గురువారం జిఎం కార్యాలయంలో జిఎం వెంకటేశ్వర్లు అభినందించారు. ప్రవల్లిక పివి నరసింహారావు వెటరనరీ యూనివర్శిటీలో విద్యను పూర్తి చేసుకుని ఇండియన్ ఇమ్మ్యునాలోజికల్ లిమిటెడ్‌లో గోల్డుమెడల్ ఆల్‌రౌండర్‌గా ప్రతిభ కనభర్చినందుకుగాను దిశ గోల్డుమెడల్ సాధించి ఇటీవల హైదరాబాద్‌లో ఆమె బంగారు పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిఎం ఆమెను అభినందించి సన్మానించాఉ. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మద్యప్రదేశ్‌లని నర్రాజి దేశ్మఖ్ యూనివర్శిటీలో పోస్టుగ్రాడు ్యయేట్ చేస్తుందని దీనిలో కూడ గోల్డుమెడల్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, డివైపిఎంఎం రవిందర్‌రెడ్డి, సీనియర్ పర్స నల్ అధికారులు హరీష్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి అబివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను కేటాయించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ లక్ష్మిబాయిని కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆధ్వర్యలో నిర్మించనున్న షట్టర్స్ కు అదేవిధంగా ఇతర అబివృద్ధి పనులకు అవసరమయ్యే నిదులను మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సందర ్భంగా ఆమెను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్లు గొబ్బూరి వంశీ, వేల్పుల గట్టయ్య, రైతుబందు అధ్యక్షుడు ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ కోలేటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేశారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కేక్ కట్ చేయించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు - మైనార్టీ సహోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో పవిత్ర రంజాన్ పురస్కరించుకుని ప్రభుత్వము మైనార్టీ సహోదరులకు అందిస్తున్న తోఫాలను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా పండుగ జరుపుకోవాలని లక్ష్యంతో రాష్టంలోని అన్ని పండుగలకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నట్లు వివరించారు. మతాల పేరిట కొంత మంది మనలో మనకు చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని అలా ఒటి వారి మాటలను నమ్మవద్దని సూచించారు. ప్రతిఒక్క మైనార్టీ సహోదరులు రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణం లో ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. 550 మంది మైనార్టీలకు తోఫాలను అందజేశారు.

**కళ్యాణలక్ష్మితో పేదింటి కల సాకారం...**

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి కల సాకారం అవుతుందని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలను పెళ్లి చేయాలంటే కష్టతరమైన ఈరోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి పథకంతో నేనున్నాను అనే భరోసా కల్పిస్తున్నారని తెలి పారు. ప్రభుత్వం అందించే డబ్బులు పూర్తిస్థాయిలో సరిపోన ప్పటికీ ప్రభుత్వం ఇచ్చే డబ్బులు పేదింటి వారికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. వివిధ కార్యక్రమాల్లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, సింగిల్విండో ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు హైమద్ నాయకులు దయాకర్‌రావు, లక్ష్మణ్, మహబూబ్ ఆలీ, వహీద్, రాజారాం, శేఖర్‌గౌడ్, మల్లేశం, రాజనర్సు, ఎగదండి స్వామిలతో పాటు పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి కేంద్రాన్ని వెలుగును ప్రారంభించిన సర్పంచ్



**వీణవంక, ప్రభాత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగును వల్భాపూర్‌లో అధికారులు గురువారం ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడ లేదని కంటి చూపు తగ్గిన వారు వెంటనే పరీక్షలు నిర్వహించుకుని అద్దాలు పొందాలన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్లు కోసం పంపించబడునని, దీనిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జీడి దేవేందర్, ఉప సర్పంచ్ కాసాని కవిత శ్రీనివాస్, డాక్టర్ రవీందర్ తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామాలయాన్ని సందర్శించిన నిర్మల్ డిఎస్పీ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలో ఎంతో ప్రాచుర్యం పొందిన పురాతన శ్రీసీతారామ స్వామి ఆలయాన్ని గురువారం నిర్మల్ డిఎస్పీ లక్కిరెడ్డి జీవన్‌రెడ్డి సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. 700 సంవత్సరాల చరిత్ర గల సీతారామస్వామి ఆలయ విశిష్టతను ఆలయ పూజారి వేణు ఈ సందర్భంగా డిఎస్పీకి వివరించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధిని సందర్శించారు. ఆయన వెంట పిఆర్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్, జిల్లా పిఆర్టీ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బోయన్నగారి నారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్యలు ఉన్నారు.

## నేడు ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుద్ధజల కేంద్రం ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కరీంనగర్ ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ, ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శుద్ధజల కేంద్రాన్ని ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్‌రావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించడం జరుగుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం కోసం శుద్ధజలం అందించడం కోసం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## యాదవుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం ఏయాలి



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
గంభీరావుపేట మండల కేంద్రంలో ఈ నెల 28న తలపెట్టిన యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మండల యాదవ సంఘం అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం యాదవ సంఘం నాయకులతో కలిసి మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించబోయే యాదవ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెద్దవేని వెంకట్ యాదవ్, కృష్ణకాంత్, అగతి రాజు, పర్శరాములు, మల్లేశం, కుంటయ్య, మెండె ప్రశాంత్, దేవయ్య, ఎల్లయ్య, కృష్ణమూర్తి, మల్లేశం, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి




**చందుర్తి, ప్రభాతవార్త :**
విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు లకావత్ లాక్య అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ లాక్య, గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఎస్ఎంసి ఛైర్మన్ కుసుంబ జనార్దన్, ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ కుసుంబ మధు, ఉపాధ్యాయులు అక్కపల్లి యాదగిరి, వంగ తిరుపతి, జి.శ్రీలత, దీపిక, జ్యోతి, సంఘవి, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను తొలగించినందుకు డెబ్బై ఐదువేల రూపాయల జరిమానా



**ముస్తాబాద్, ప్రభాతార్త :**
తుర్కపల్లి గ్రామ పరిధిలోని మానేరు వాగు వంతెన నుండి బస్ షెల్టర్ మధ్యలో హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించిన పది పెద్ద చెట్లు, ఇరవై ఐదు చిన్న మొక్కలను ఓ వ్యక్తి ఉద్దేశ్యపూర్వకంగా జేబీసీ సాయంతో తొలగించినందుకు ఒక్కో పెద్ద చెట్టుకు ఐదు వేల రూపాయల చొప్పున పదిచెట్లకు గాను 50 వేలు, ఒక్కో చిన్న మొక్కకు వెయ్యి రూపాయల చొప్పున 25 చిన్న మొక్కలకు 25 వేల రూపాయల చొప్పున మొత్తం డెబ్బై అయిదు వేల రూపాయల జరిమానా విధించినట్లుగా పంచాయతీ సెక్రటరీ తెలిపారు. ఇట్టి విషయంపై స్పందించిన ఎంపిడివో రమాదేవి మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగా చెట్లను తొలగించిన వ్యక్తికి జరిమానా విధించామని అది చెల్లించని యెడల తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన టిపిసిసి ఆర్గనైజర్ శివ కుమార్ యాదవ్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాను గురువారం టిపిసిసి ఆర్గనైజర్ శివ కుమార్ యాదవ్ సందర్శించారు. దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరి సదానందం, మల్లేష్ యాదవ్, సిద్దు, పూదరి శివకుమార్ గౌడ్, గూడెపు సారంగపాణి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మినీ ప్లీనరీకి స్థల పరిశీలన



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
గంభీరావుపేట మండలంలో ఈ నెల 25న నిర్వహించనున్న సిరిసిల్ల నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరికి గల అనువైన స్థలాన్ని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు గురువారం పరిశీలించారు. మండల పరిధిలోని నర్మల ఎగువ మానేరు ప్రాజెక్టు సమీపంలోని స్థలాన్ని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్యతో కలిసి స్థలాన్ని పర్యవేక్షించారు. స్థలం అనుకూలించిన పక్షంలో ఇక్కడ నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ మినీ ప్లీనరీ నిర్వహించి ఉన్నారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో ఎంపీపీ వంగ కరుణ సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సర్పంచ్ ఎడబోయిన రాజు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సింగిల్విండో ఉపాధ్యక్షులు రామాంజనేయులుగౌడ్, నాయకులు దయాకర్ రావు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజారాం, మల్లేశం, లింగం యాదవ్, రాజేందర్, శేఖర్‌గౌడ్, యాదిలాల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్య కార్మికులకు సన్మానం



రామడుగు ప్రభాతవార్త:
మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో బిజేపి మండల ఎస్సీ మోర్చా అద్యక్షులు చంటి జితేందర్ ఆద్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గురువారం పారిశుద్ద కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి హజరై పారిశుద్ద కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జాడి బాలారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు అయ్యే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. పారిశుద్య కార్మికులకు చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులజీతాలను 19500 పెంచాలని బిజేపి ఎస్సీ మోర్చా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి సర్పంచ్ జుట్టు లచ్చయ్య, బూతు అద్యక్షులు మొలుగురి రాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ జయంత్, పశ్చిమ జోన్ కిసాన్ మోర్చా అద్యక్షులు ఎం. లక్ష్మిరాజం, పశ్చిమ జోన్ కార్యవర్గ సభ్యులు దుర్గం ఆంజనేయులు, ఒబిసి కార్యవర్గసభ్యులు నాగుల వెంకటేష్ గౌడ్, కనుకయ్య పాల్గొన్నారు.

## వారసంత బహిరంగ వేలం



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను గొర్రె, మేకల వారసంత బహిరంగ వేలంను నిర్వహించారు. ఈ వేలంలో నూనె చంద్రయ్య, తాళ్లపల్లి రవి టెండర్లు దాఖలు చేయగా కమీషనర్ పి. శాంతికుమార్ ఆద్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో తాళ్లపల్లి రవి పాట పడి 7,30,000/- రూపాయలకు గొర్రె, మేకల వారసంతను కైవసం చేసుకున్నాడు. కూరగాయల వారసంతకు ఒక టెండరే రావడంతో వేలం పాటను వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షునిగా బొడిగే అజయ్‌కుమార్



చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి మండల ఫోటో, విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన బొడిగే అజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం సంఘ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా నాంపెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా తెలుకుంట వేణు, కోశాధికారిగా సామల కిషోర్, ప్రచార కార్యదర్శిగాపెద్దెల్లి శ్యాం, ముఖ్య సలహాదారులుగా సిరిపురం శ్రీనివాస్, తాటిపెల్లి శివకుమార్, సొమనపల్లి సుధాకర్, సింహచలం విశ్వమోహన్, బుర్ర చంద్రశేఖర్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన బొడిగే అజయ్‌కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్దికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కృతజ్ఞతలు తెలిపారు.

## చిప్పకుర్తి గౌడ సంఘం అద్యక్షుడిగా బుర్ర రాజాగౌడ్



రామడుగు ప్రభాతవార్త:
మండలంలోని చిప్పకుర్తి కల్లుగీత పారిశ్రామిక సహాకార సంఘం ఎన్నికలను అబ్కారి శాఖ అదికారులు గురువారం నిర్వహించగా అద్యక్షుడిగా బుర్ర రాజాగౌడ్, ఉపాధ్యాక్షుడిగా బుర్ర తిరుపతిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ మేరకు అబ్కారి శాఖ అధికారుల సమక్షంలో గౌడ సంఘం సభ్యులకు ఎన్నికలు నిర్వహించగా డైరెక్టర్లుగా గర్వంద రవీందర్, మోలుగురి మల్లాగౌడ్, మోలుగురి భూమాగౌడ్, బుర్ర రాజేశం, బుర్ర భూమయ్య, బుర్ర వెంకటేష్, పొన్నం వెంకటేష్ ఎన్నికయ్యారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ప్రధాన కార్యదర్శిగా కల్లెపల్లి తిరుపతి



రామడుగు ప్రభాతవార్త:
బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కల్లెపల్లి తిరుపతిని నియమిస్తూ అసెంబ్లి అద్యక్షులు నల్లాల రాజేందర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కల్లెపల్లి తిరుపతి బిఎస్పీ పార్టీని మండలంలో బలోపేతం చేసేందుకు ఆహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్బంగా కల్లెపల్లి తిరుపతి, మాట్లాడుతూ బిఎస్పీ పార్టీబలోపేతం కోసం గత రెండు సంవత్సరాలుగా ఆహర్నిశలు కృషి చేసానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో చొప్పదండి నియోజక వర్గ ప్రదాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బిఎస్పీ పార్టీని నియోజక వర్గ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

## నేడు మల్యాల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 21న శుక్రవారం ఉదయం 9 గంటలకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, ఎంపిడివో వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జీ హాజరవుతున్నట్లు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## బల్లెం విశిష్ట పురస్కారానికి చత్రపతి శ్రీనివాస్ ఎంపిక



చొప్పదండి ప్రబాతవార్త:
చొప్పదండి పట్టణానికి చెందిన రచయిత సినిమా పాటల రచయిత తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాద్యాక్షులు తాళ్ళపల్లి చత్రపతి శ్రీనివాస్ 2023 సంవత్సరానికి గాను బల్లెం విశిష్ట పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు బల్లెం వేణుమాదవ్ ఆర్ట్ థియేటర్ సాహితి, సాంస్కృతిక, అద్యాత్మిక సంఘ సేవా సంస్థ, బల్లెం సినిమా విడియో డైరెక్టరి 2023 ఆవిష్కరణోత్సవం తో పాటు విశిష్ట ఫిలీం అవార్డులను, విశిష్ట పురస్కరాలను ప్రధానం చేయనున్న నేపథ్యంలో చత్రపతి శ్రీనివాస్‌ను రచన, రియల్ ఎస్టెట్ రంగానికి ఆయనను గుర్తించి 2023 విశిష్ట పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ మేరకు ఈ నెల 24న హైద్రాబాద్‌లోని చలనచిత్ర నిర్మాతల మండలి భవనంలో ఈ ఆవార్డును ప్రధానం చేయనున్నారు. ఈ సందర్బంగా ఆవార్డు గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డు రావడం అనందంగా ఉందని, దీనితో మరింత బాద్యత పెరిగిందని అన్నారు. ఈ సందర్బంగా తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం నాయకులు అయనను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్నకొండలో చలివేంద్రం ఏర్పాటు




చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఆర్నకొండ బస్టాండ్‌లో గ్రామ యువత ఆద్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా రైతుబందు సభ్యులు మచ్చ రమేష్ చలివేంద్రాన్ని ప్రారంబించారు. ప్రతియేటా యువకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూసాల మహేష్, గొల్లగట్టయ్య, మొగిలి సమ్మయ్య, వడ్లూరి భూమయ్య, యశోద రాజయ్య, ఎనగందుల వేణు, దామేర మదుసుదన్ రెడ్డి, అమరగొండ రాజేశం, కడారి అశోక్, తాళ్లపల్లి రవి, కాటం శంకర్, జక్కుల సారయ్య, చాతర్ల శ్రీనివాస్, తాళ్లపల్లి కరుణాకర్, తమ్మడి స్వామి, దూస సతీష్, బోగ లక్ష్మణ్, గౌడ ఆనంద్, ఎనగందుల వెంకటేశం, గద్దపాక నాని, అనిల్, ఇరుకుల్ల సంతోష్, దొంత శ్రీదర్, పెద్దపల్లి లచ్చయ్య, కోమల్ల రవి, జక్కుల అంజయ్య, మోదుంపల్లి అంజయ్య, చిందం రాయమల్లు, కుక్కల బాబు, ఎముండ్ల మల్లేశం, కడారి మల్లేశం, తాళ్లపల్లి కనుకయ్య, ఇరుకుల్ల నరేష్, సంపత్, మచ్చ వీరేశం, వరికోలు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సభను విజయవంతం చేయండి



చొప్పదండి ప్రభాతవార్త:
బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండిసంజయ్ ఆద్వర్యంలో చేవేళ్లలో నిర్వహిస్తున్న అమిత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో స్వచ్చందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్న పట్టించుకోవడం లేదని అన్నారు. నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వం చలాగాటం ఆడుతుందనిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అగ్నిప్రమాదాలపై కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:
అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్బంగా అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలపై నివారణ చర్యలు తెలుపుతూ రూపొందించిన కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించామని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో భాగంగా ఈ కరపత్రాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. గత వారం రోజులుగా పలు పెట్రోల్ బంకులు, రైస్‌మిల్లులు విద్యుత్ సంస్థలలోఅవగాహన కల్పించామని తెలిపారు.

## బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కోసం అర్హత గల షెడ్యూల్ తెగల బాల, బాలికలు ఏప్రిల్ 29లోగా దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి జిల్లాకు 6 సీట్లు కేటాయించగా, లంబాడి 3, గోండ్, నాయక్ పోడు వారికి ఒకటి, ఎరుకలకు ఒకటి, ఇతరులకు ఒక సీటు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థి వయస్సు 2017 జనవరి ఒకటి నుంచి 2017 డిసెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలని, తల్లిదండ్రులు సంవత్సర ఆదాయం గ్రామాలలోని వారికి లక్షా యాభైవేలు, పట్టణంలోని వారికి రెండు లక్షలు మించరాదని, పుట్టిన తేదీ, ఆదాయం, కుల ధ్రువ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి దరఖాస్తుకు జతపరచాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు కరీంనగర్‌లో గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్‌కు తీసుకొని ఏప్రిల్ 29 సాయంత్రం 5గంటల్లోగా పూర్తి చేసి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఆరకంటే ఎక్కువ దరఖాస్తు వస్తే మే 3న జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్ రెండవ అంతస్తు కరీంనగర్‌లో లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9652118867కు సంప్రదించాలని సూచించారు.

## రామగిరి వార్త రిపోర్టర్ పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ రామగిరి వార్త రిపోర్టర్ పొన్నం శ్రీకాంత్ కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా వార్త రిపోర్టర్ల బృందం గురువారం పరామర్శించారు. పొన్నం శ్రీకాంత్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పెద్దపల్లి జిల్లా వార్త రిపోర్టర్ల బృందం తరుపున పెద్దపల్లి జిల్లా బ్యూరో గడ్డం రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్‌సి ఆరెల్లి మల్లేష్, మంథని ఆర్‌సి కొమురోజు చంద్రమోహన్, ముత్తారం విలేఖరి అక్కల నారాయణ, కాల్వ శ్రీరాంపూర్ విలేఖరి అనంత రెడ్డి, ఓదెల రిపోర్టర్ చెరుకు శంకరయ్య, మంథని రూరల్ విలేఖరి రమేష్ తదితరులున్నారు.

## చిప్పకుర్తి గౌడ సంఘం అధ్యక్షుడిగా బుర్ర రాజాగౌడ్

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని చిప్పకుర్తి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను అబ్కారి శాఖ అధికారులు గురువారం నిర్వహించగా అధ్యక్షుడిగా బుర్ర రాజాగౌడ్, ఉపాధ్యక్షుడిగా బుర్ర తిరుపతిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ మేరకు అబ్కారి శాఖ అధికారుల సమక్షంలో గౌడ సంఘం సభ్యులకు ఎన్నికలు నిర్వహించగా డైరెక్టర్లుగా గర్వంద రవీందర్, మొలుగురి మల్లాగౌడ్, మొలుగురి భూమాగౌడ్, బుర్ర రాజేశం, బుర్ర భూమయ్య, బుర్ర వెంకటేష్, పొన్నం వెంకటేష్ ఎన్నికయ్యారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ప్రధాన కార్యదర్శిగా కల్లెపల్లి తిరుపతి

రామడుగు ప్రభాతవార్త:

బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కల్లెపల్లి తిరుపతిని నియమిస్తూ అసెంబ్లీ అధ్యక్షులు నల్లాల రాజేందర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కల్లెపల్లి తిరుపతి బిఎస్పీ పార్టీని మండలంలో బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కల్లెపల్లి తిరుపతి, మాట్లాడుతూ బిఎస్పీ పార్టీబలోపేతం కోసం గత రెండు సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేసానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో చొప్పదండి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బిఎస్పీ పార్టీని నియోజక వర్గ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

## నిజాయితీ నిరూపించుకున్న మున్సిపల్ కార్మికుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



విధి నిర్వహణలో భాగంగా తనకు దొరికిన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించి నిజాయితీ నిరూపించుకున్నాడు మెట్‌పల్లి మున్సిపల్ కార్మికుడు. గురువారం పట్టణంలో మున్సిపల్ చెత్త సేకరణ వాహన డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న లంక శ్రీకాంత్ గోల్ హనుమాన్ ఆలయం ఏరియాలో ఉదయం వేళలో ఆరపేటకు చెందిన సవ్వాజ్ అనే వ్యక్తి ఆదారిలో రూ.18వేల విలువ చేసే తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. అట్టి సెల్‌ఫోన్ మున్సిపల్ వాహన డ్రైవర్ శ్రీకాంత్‌కు దొరకగా పోగొట్టుకున్న సవ్వాజ్ వ్యక్తి ఫోన్ కొరకువెతుకుతుండగా గమనించి కౌన్సిలర్ చెర్లపల్లి లక్ష్మి రాజేశ్వర్‌గౌడ్ సమక్షంలో ఆధ్వర్యంలో అందజేశాడు. ఫోన్ అందజేసి తన నిజాయితీ నిరూపించుకున్న మున్సిపల్ కార్మికుడు శ్రీకాంత్‌ను కౌన్సిలర్‌తో పాటు పలువురు అభినందించారు.

## అంగన్‌వాడీ స్కూల్‌లో ఘనంగా ప్రీ స్కూల్ డే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొనరావుపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలలో 1,2,3 సం. పిల్లలకు ప్రీ స్కూల్ డే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులకు ప్రీ స్కూల్‌కు సంబంధించిన ఆట, పాట కథలు, సృజనాత్మకత, బడిసి సంసిద్ధత, వివిధ అంశాలపై తల్లులకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమది బేగం అవగాహన కల్పించారు. పిల్లలకు పిల్లల అభివృద్ధి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మారు జనార్దన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## నగరంలో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:




సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందంజలో నిలుస్తున్నారు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి. గతంలో అనేక సామాజిక సేవలు చేసిన ఆయన తాజాగా వేసవి ఎండ తాకిడిని దృష్టిలో ఉంచుకుని విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణీకుల, ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. నగరంలోని కమాన్, రాంనగర్ చౌరస్తాలో గురువారం మరో రెండు చలివేంద్రాలను ప్రారంభించారు. నగరంలో 15 సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలు, ప్రయాణీకుల దాహార్తిని తీర్చే దిశగా సేవ కార్యక్రమాలు మైత్రి గ్రూప్ చైర్మన్ జయపాల్‌రెడ్డి చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుబూత్కూర్ సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి, వేములవాడ సింగిల్ విండో చైర్మన్, ఏనుగుల తిరుపతిరెడ్డి, మిత్రమండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, అక్కెనపల్లి నాగరాజు, వైద రామనుజం, అడిచెర్ల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, కత్తి రవీందర్, బి.రెడ్డి కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఈనెల 25న నిర్వహించే భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విఆర్ఎం గార్డెన్స్‌లో నిర్వహించే వేడుకల సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపిపి మారు సాయిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయత్రిలో క్యాంపస్ డ్రైవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో గురువారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, పూర్వ విద్యార్థులు జాబ్ మేళాకు హాజరయ్యారు. 6 ప్రముఖ కంపెనీలైన విప్రో, హెచ్ఆర్, హెచ్ నెక్స్ట్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిఎస్‌వి ఇంజనీరింగ్, అపోలో ఫార్మసీ కంపెనీలు పాల్గొన్నాయి. విద్యార్థులకు మూడు రౌండ్స్ టైపింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ, టెలిఫోన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. 220 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 117 మంది ఆయా కంపెనీలకు సెలెక్ట్ అయ్యారు. ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందిస్తూ తమ కళాశాలలో చదివే విద్యార్థులు చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అన్ని రకాలైన నైపుణ్యాలను ఇస్తున్నామని, ప్రతి సంవత్సరం క్యాంపస్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, కంప్యూటర్ డిపార్ట్‌మెంట్ లెక్చరర్స్ కె.కుమార్, ఎం.ఎ.సమద్, ఎ.రాజ్‌కుమార్, అనూష, ఖాదర్ తదితరులున్నారు.

## డిఎస్పి ఆధ్వర్యంలో లాడ్జిల ఆకస్మిక తనిఖీ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్న సమాచారం మేరకు జగిత్యాల జిల్లా ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని లాడ్జిలలో మెట్‌పల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జిలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేసి అనుమానిత వ్యక్తులను పలు విషయాల గురించి ప్రశ్నించారు. ఈమేరకు ఎస్సై మాట్లాడుతూ అనుమానాస్పదంగా ఎవరైనా లాడ్జిలకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

# మైనార్టీలకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీఠ

## మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ గత పాలకులు ముస్లిం అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముస్లింల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. షాదీముబారక్ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకుంటున్నారన్నారు. మండల కేంద్రంలో చేపడుతున్న షాదీఖాన్ నిర్మాణంలో కొంత ఆలస్యమైందని త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి



చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని ముస్లింలందరు ఆదరించాలని కోరారు. అనంతరం ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, కడారి ప్రభాకర్, పిట్టల మధు, రుద్రవరం సాయికుమార్, ఎండి గౌస్‌పాషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు గాయాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్ర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోడల్ స్కూల్ ఇద్దరు విద్యార్థులు గురువారం గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే...మోడల్ స్కూల్ విడుదల కాగానే రోడ్డుపై బస్సు కోసం నిలబడ్డ సిరిపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు 9వ తరగతి విద్యార్థులను గొర్రెపల్లి నుండి మల్లాపూర్ వైపు వస్తున్న కారు అతివేగంగా ఢీ కొట్టింది. ఇట్టి ప్రమాదంలో శ్రీధర్ అనే విద్యార్థికి కాలు విరిగి ఎముక బయటకు రాగా..మరో విద్యార్థి జశ్వంత్‌కు చెయి విరిగింది.

# వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని కల్లూర్, మాదాపూర్, సర్పరాజ్‌పల్లె గ్రామాలల్లో ఐకెపి, ప్రాథమిక సహకార సంఘాల అధ్వర్యం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాని దళారులను అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సర్పంచులు



వి.అంజయ్య, డి.సాయమ్మమల్లయ్య, ఎంపీటీసీలు, కృ ష్ణారె డ్డి ల త ామే ష్, ఉపసర్పంచులు రాకేష్, మల్లారెడ్డి, సతీష్, పీఏసీఎస్ చైర్మెన్లు గడ్డం అదిరెడ్డి, సింగిరెడ్డి నర్సా రెడ్డి, జగన్‌మోహన్‌రావు, బండి భూమయ్య, నాయకులు సురేష్, రాజు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారుఉ

# బిఆర్ఎస్ భీమపత్రాన్ని అందజేసిన సోమ భారత్‌కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన సైండ్ల శ్రీకాంత్ అనే బిఆర్ఎస్ కార్యకర్త ఇటీవల ఖాదర్‌గూడెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతిచెందిన శ్రీకాంత్‌కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంజూరైన రూ.రెండు లక్షల భీమాను నామిని తండ్రి సైండ్ల చంద్రమౌళికి గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయడెయిరీ చైర్మన్ సోమ భరత్‌కుమార్ చేతులమీదుగా రూ.2లక్షల భీమ ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటివరకు 70మంది కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భీమా పథకం ద్వారా రూ.1,40,000 ప్రొసిడెంగ్ పత్రాలను అందజేసినట్లు భరత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి కన్వీనర్ కదారి ప్రభాకర్ పాల్గొన్నారు.

# మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ పై అవగాహన కార్యక్రమం

పోత్కపల్లి, ప్రభాత వార్త:

పెద్దపల్లి పోస్టల్ సూపరింటెంట్ పసునూరి ప్రభాకర్ మహిళల కొరకు ఏర్పాటు చేసిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ గురించి ప్రజల్లో, ఉద్యోగుల్లో అవగాహన కొరకు పోత్కపల్లి తపాల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ అనేది మహిళలకు, ఆడపిల్లలకు ఒక సువర్ణ అవకాశం దీనిని ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏర్పాటు చేశారని, మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ శ్రీదేవ్ సింగ్ చౌహాన్, వనపర్తి నందు దీనిపై స్పెషల్ కవర్ ను కూడా ప్రారంభించారని జరిగింది. ఈ పథకంలో కనీసం రూ. 1000, గరిష్టంగా రూ. 2 లక్షలతో ఈ అకౌంట్ ని ప్రారంభించవచ్చునని, ఈ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీ ప్రతి త్రైమాసికానికి చక్రవడ్డీతో వస్తుందని వివరించారు. ఒకసారి ఖాతా ప్రారంభించిన తర్వాత 3 నెలల వరకు మళ్ళీ తెరవరాదని, మొత్తంగా 2 లక్షలకు మించరాదని, ఒక సంవత్సరం తర్వాత 40 శాతం అమౌంట్ ని విత్ డ్రా చేసుకోవచ్చని అన్నారు. మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ లో సంప్రదించి ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన సూపరిండెంట్ ని శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎస్‌పిఎం అవిడపు స్వామి, స్టైనో నూర్ ఉల్ హక్ బిపిఎం రాజ మొగిళి, ఏబిపిఎం లు సుత్రాల రవి, మానస, డాక్ సేవకు ఉస్మాన్, ఏజెంట్ చంద్ర కళ, ఎంటిఎస్ అశోక్, పోత్కపల్లి పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లీంకు రంజాన్ కిట్ల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రంజాన్ కనుకను కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని అయిలాపూర్ గ్రామ ముస్లీం సోదరులకు సర్పంచ్ పిడుగు రాధసంధ్యయ్యలు గురువారం రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చింతకుంట సాయిరెడ్డి, ఎంపీటీసీ బోద గంగాధర్, వార్డుసభ్యులు, బిఆరెఎస్ నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొద్దుల

ఎలిగేడు, ప్రభాత వార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినం పురస్కరించుకుని హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్లలో సిఎం కేసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వరి కొనుగోలు క్లేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

ఎలిగేడు, ప్రభాత వార్త:

వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ అన్నారు. గురువారం దూళికట్ట రైతు వేదికలో అధికారులు ఐకెపి సిబ్బందితో సన్నాహాక సమావేశాన్ని నిర్వ హించారు. ఒక ప్యాక్ సెంటర్ల నిర్వహణ ఎలాంటి లోపాలకు



ఆస్కారం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సెని సుధాకర్ రావుతో పాటు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణ పత్రాల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన మహిళ సంఘ అధ్యక్షులకు వడ్డీ లేని రుణ పత్రాలను సర్పంచ్ వనతడుపుల అంజయ్య పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సంఘ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం 2 సంవత్సరాలకు గానూ వడ్డీలేని రుణాలు మంజూరి చేయడం గర్వకారణమన్నారు. గ్రామంలోని మహిళ సంఘాలకు రూ 3లక్షల వడ్డీలేని రుణాలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంకెరాకేష్, ఎంపీటీసీ చిట్నేని లతరమేష్ మహిళ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

# దేశంలోనే అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్

## - కేసీఆర్‌ను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలి
## - రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి



**చందుర్తి, ప్రభాతవార్త:** దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుండి పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ వస్తే ఏం అభివృద్ధి జరుగుతుందని ఆరోపించిన కాంగ్రెస్ బిజెపి పార్టీలకు 24 గంటల విద్యుత్, షాది ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతుభీమా, రైతుబంధు కార్యక్రమాలే నిదర్శనమన్నారు. వేములవాడ నియోజకవర్గంలో సమన్వయంతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందన్నారు. చందుర్తి మండలంలోని సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చమని, చెప్పనివి ఎన్నో చేసి చూపించామన్నారు. 1000 నుండి 2000 రూపాయల ఫించన్ ఇచ్చామని గుర్తు చేశారు. చందుర్తి మండలానికి ఎత్తిపోతల నీళ్లు కావాలని రాజేశ్వర్‌రావు ఎత్తిపోతల పథకం కోసం పోరాడారని అది సాధ్యమైందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సింగరేణి అప్పుల్లో కూరుకుపోయిందని మాట్లాడారని అది అవాస్తవమన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ఢిల్లీలో ఉండి అభివృద్ధి కోసం కొట్లాడాలని కానీ గల్లీలకే, తిట్ల పురాణానికి పరిమితమయ్యారన్నారు. గతంలో రైతులు ఆత్మహత్యలు ప్రతిరోజు జరిగేవని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడకుండా కేసీఆర్‌ను దూషించడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రాజకీయ ఉద్యమం ద్వారా కేసీఆర్ గులాబీ జెండాను తెచ్చి ఉద్యమాన్ని నడిపారన్నారు. కేంద్రాల మంత్రులకు ఒక్కటే సవాల్ చేస్తున్న, అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ముందా అన్నారు. ఎంపీ బండి సంజయ్ గెలిచిన నుండి ఒక్క రూపాయి నిధులు కరీంనగర్ పార్లమెంట్‌కు తీసుకురాలేదన్నారు. సామాన్య ప్రజలకు కావాల్సిన అవసరాల గురించి మాట్లాడడం లేదు, మతం పేరుతో కుట్రలు చేస్తున్నారన్నారు. అభివృద్ధిపై ప్రతిరోజు గ్రామాల్లో ప్రతిచోట చర్చపెట్టాలన్నారు. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానిని ఖండించాలన్నారు. గ్రామాల్లో యువకులను బిజెపి వాళ్లు రెచ్చగొడుతున్నారని అందువల్లనే ఎంపీగా తాను ఓడిపోయానన్నారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాలు రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలను సవాల్‌గా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వేములవాడ నియోజకవర్గంలో 48 వేల మంది టిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నారని గుర్తు చేశారు. చందుర్తిలో 8 వేల మంది సభ్యత్వం తీసుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన ఎమ్మెల్యే పదవిని కూడా త్యాగం చేశానన్నారు. చందుర్తి మోత్కురావుపేట రహదారి వెంటనే పూర్తిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి పెట్రోల్ దండగ చేసుకున్నారన్నారు. ఎన్నికల సీజన్ వస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలన్నారు. వేములవాడ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో త్వరలో డబుల్ బెడ్‌రూంలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, పవర్‌లూమ్స్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సింగిల్విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ జెమిని శ్రీనివాస్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు చేరిన రామగుండం ఆశావాహుల క్యాంప్

## - రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటితో భేటీ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు రామగుండం రాజకీయం చేరింది. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఐదుగురు ఆశావాహులు బుధవారం గోదావరిఖని ఎన్టీపీసీలోని జ్యోతి భవన్ (అతిథి గృహం)లో పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండంలో అయిదుగురు ఆశావాహులు సమావేశం అయ్యారు. గురువారం వారిలో నలుగురు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్, రామగుండం నగర పాలక సంస్థ తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌ను స్నేహపూర్వకంగా కలిశారు. అయితే ఇప్పటికే కోలేటి దామోదర్ కూడా రామగుండం నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. దీంతో ఆశావాహుల సంఖ్య మరింత పెరిగింది. అయితే ఈ ఆశావాహులందరూ కూడా పార్టీ తరుపున టికెట్ తమకే కావాలని కోరుతున్నారు. మరో అడుగు ముందుకు వేసి ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు తప్పా ఆశావాహులలో ఏ ఒక్కరికి పార్టీ టికెట్ ఇచ్చిన అందరం ఐక్యంగా పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని వారు ఐక్యత రాగానికి రావడం గమనార్హం. పార్టీ కూడా ఈ సంకేతాన్ని పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా రామగుండం పవర్ పాలిటిక్స్ చాలా వేడెక్కినట్లు కనిపిస్తుంది.

# వయోవృద్ధుల డే కెర్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పి క్వార్టర్స్ భవనంలో వృద్ధుల కోసం ఏర్పాటు చేస్తున్నా డే కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటితరం కోసం ఎంతో కృషిచేసి వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదరించడంతోపాటు వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా మెడికల్ కేర్, లైబ్రరీ మొదలైన ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో డే కేర్ సెంటర్ ఏర్పాటు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డే కేర్ సెంటర్ పనులను వేగవంతంగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రియాంక, స్త్రీ శిశు సంక్షేమ అధికారి సబితా, పబ్లిక్ హెల్త్ ఈఈ, ఎఈ తదితరులు పాల్గొన్నారు.



# చిట్‌ఫంట్ సంస్థలు సకాలంలో డబ్బు చెల్లించకపోతే చర్యలు తప్పవు

## - పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు



**కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ప్రైవేట్ చిట్ ఫండ్ యాజమాన్య ప్రతినిధులతో గురువారం పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ.. గడువు ముగిసిన, అవసరమైన సమయాల్లో చిట్‌గ్రూప్‌లోని సభ్యులకు సకాలంలో డబ్బు చెల్లించట్లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలు తమ భవిష్యత్ అవసరాల కోసం చిట్‌ఫండ్ సంస్థలను నమ్మి, డబ్బులు కూడపెట్టుకుంటారని అవసరానికి వారికి అందించకుండా పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కొన్ని సంస్థలు ఏకంగా డబ్బుకు బదులు తక్కువ ధర గల భూములను ఎక్కువగా చూపిస్తూ బలవంతపు రిజిస్ట్రేషన్ చేయించి గ్రూప్ సభ్యులకు కట్టబెడుతున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా బాధితులకు పూర్తిస్థాయిలో న్యాం జరిగేంత వరకు కరీంనగర్ పోలీసులు బాధితుల వెంట ఉంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ చిట్ ఫండ్ యాజమాన్యాలకు వారం రోజులు గడువు ఇస్తున్నామన్నారు. గడువులోపు వారి సంస్థల యొక్క పూర్తి వివరాలను కోరిన విధంగా అందజేయాలని తెలిపారు. ఆ వివరాల ఆధారంగా పూర్తిస్థాయిలో విచారణ చేపడతామన్నారు. విచరాణ అనంతరం సమావేశం నిర్వహిస్తామని, అన్ని యజమాన్యాలు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ప్రైవేట్ చిట్ ఫండ్ సంస్థలకు పోలీసులు వ్యతిరేకం కాదని, చట్ట పరిధిలో పరిమితులకు లోబడి వ్యాపారం చేసుకోవాలన్నారు. పరిమితులను ఉల్లంఘించిన లేదా గ్రూపు సభ్యులకు సకాలంలో డబ్బు చెల్లించక ఇబ్బందులకు గురిచేసే సంస్థల యజమాన్యాలకు కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ప్రసన్న, చిట్ రిజిస్ట్రార్ దిలీప్ చంద్రగోపాల్, ఎస్బిఐ వెంకటేశ్వర్లు, చిట్ ఫండ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్, హెల్మెట్ ధరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో నెంబర్ ప్లేట్ లెని వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధికారులకు అదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులపై గ్రేవ్ కేసులు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ఎస్‌సి, ఎస్‌టి కేసుల పురోగతిపై సమీక్షా సమావేశం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పెండింగ్ కేసుల లేకుండా త్వరిగతిన పరిష్కరం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. జిల్లాలో నమోదు అవుతున్న కేసులలో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలీటి ఆప్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అన్నారు. ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేదించాలని, ఎస్‌సి, ఎస్‌టి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘూతం కలిగించే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని అధికారులను అదేశించారు. సిసిటిఎన్ఎస్‌లో నూతనంగా లాంచ్ చేసిన 2.0 అత్యాదునిక టెక్నాలజితో తయారు చేయడం జరిగిందన్నారు. నేర నియంత్రణలో విలేజ్ పోలీస్ అదికారి కీలక పాత్ర ఉంటుందన్నారు. జిల్లాలో విపిఓ వ్యవస్థ బలోపేతం చేసి గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తరుచు ప్రజల్లో పర్యటిస్తూ సత్సంబందాలు కలిగి యుండి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని అన్నారు. నెంబర్ ప్లేట్‌ను ట్యాపరింగ్ చేయడం, కొన్ని నెంబర్‌లు చిన్నగా మరికొన్ని నెంబర్లు పెద్దవిగా వాహనాలకు పెట్టుకోని రోడ్లపైకి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అలాంటి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయణిస్తే జరిగే అనార్థల గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణ పకడ్బందింగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యక్రలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణ ,గుడుంబా ,పిడిఎస్ రైస్ వాటిపై నిఘ ఉంచాలన్నారు. దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. నేరాల నియంత్రణలో సిసి కెమరాలు చాలా ముఖ్య పాత్ర ఉంటుందని సీసీ కెమరాల ఏర్పాటు అందరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన పంక్షన్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయెగించుకుంటు గత నెలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించిన 44 మంది అధికారులకు సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు విశ్వ ప్రసాద్, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మోగిలి, వెంకటేష్, బన్సీలాల్, కిరణ్, కరుణాకర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

